teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 197 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 13 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో భేటీ కానున్న కేంద్ర ఆర్థిక మంత్రి

### వచ్చే ఆర్థిక సం. బడ్జెట్ కోసం సమావేశాలు



న్యూ ఢిల్లీ, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిసెంబర్ 21-22 తేదీల్లో రాష్ట్రాల ఆర్థికమంత్రులతో భేటీ కానున్నారు. రెండు రోజుల పాటు రాజస్థాన్లోని జోథ్ పూర్ లేదా జైసల్మేర్లలో ఈ సమావేశాలు జరగనున్నట్లు సంబంధిత వర్గాలు మంగళవారం పేర్కొన్నాయి. 2025, ఫిబ్రవరి 1న సమర్పించనున్న 2025-26 బడ్జెట్కు సంబంధించి రాష్ట్ర ఆర్థిక మంత్రులు తమ సిఫారసులను తెలియజేయనున్నారు. 55వ జీఎస్టి కౌన్సిల్ సమావేశం కూడా జరగనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆరోగ్య, జీవిత బీమాలను జీఎస్టిని రద్దు చేయాలన్న అంశంపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. జీఎస్టి కౌన్సిల్ కొన్ని క్రమబద్ధీకరణలను కూడా చేపట్టవచ్చని ఆ వర్గాలు తెలిపాయి. రాష్ట్రాల సిఫారసుల ప్రకారం సాధారణ వస్తువులపై పన్ను రేట్లను 12 శాతం నుండి 5శాతానికి తగ్గించే అవకాశం ఉంది.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

## పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్

## వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్దం అయ్యింది. నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు.






## ఇంటింటి సర్వేపై విమర్శలకు మంత్రి పొన్నం కౌంటర్

సమాచార గోప్యతకు సర్కార్ కట్టుబడి ఉంది

సర్వేను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవంటూ వార్నింగ్


.. వివరాలు 2లో



## రానున్న రోజుల్లో ఏఐ రంగం భారీ పురోభివృద్ధి సాధిస్తుంది

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

.. వివరాలు 2లో




## పార్టీ ఫిరాయింపు పిటిషన్ పై హైకోర్టులో పూర్తయిన వాదనలు

### తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు

మిగతా 2 లో

# గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు



## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఫార్ములా ఈ రేసు స్కామ్‌లో గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఓ మీడియా ఛానల్‌తో ఆయన మాట్లాడారు. వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటనపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): కలెక్టర్‌పై దాడి చేసిన వారిని, ఆ దాడికి ఉసిగొల్పిన వారిని వదిలిపెట్టం అని వార్నింగ్ ఇచ్చారు. ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే అని కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారులను చంపాలని చూస్తున్న వారిని బీఆర్ఎస్ ఎలా సమర్థిస్తుందని మండిపడ్డారు. అంతేకాదు అమృత్ టెండర్లపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. అభ్యంతరాలు

మిగతా 2 లో






## మాకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వండి

### ఆందోళనకు దిగిన జూనియర్ లెక్చరర్లు


మాకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వండని జూనియర్ లెక్చరర్లు ఆందోళనకు దిగారు. తాజాగా హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మజ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో జూనియర్ లెక్షరర్ల అభ్యర్థులు ధర్నా చేపట్టారు. 1392 మంది టీజీపీఎస్సీ జూనియర్ లెక్షరర్స్ అభ్యర్థులకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): కాగా,తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 3 వరకు వివిధ తేదీల్లో కంప్యూటర్ ఆధారితంగా ఈ పరీక్షలునిర్వహించారు. అనంతరం

మిగతా 2 లో


## నకిలీ మెడిసిన్ తయారీపై సర్కార్ స్పెషల్ ఫోకస్

### కఠిన చర్యలకు డీసీఏ అధికారులకు ఆదేశాలు జారీ



తెలంగాణ బ్యూరో, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన

మిగతా 2 లో



## తెలంగాణలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

### పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. పెద్దపల్లి - రాఘవాపూర్ దగ్గర మంగళవారం రాత్రి సమయంలో ఓవర్ లోడ్ కారణంగా ఆరు గూడ్స్

మిగతా 2 లో



## మహిళా బెటాలియన్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

### ఈ మేరకు హోం మంత్రి అమిత్ షా ఆదేశాలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మహిళల సాధికారత మరియు జాతీయ భద్రతలో వారి పాత్రను పెంపొందించే లక్ష్యంతో ఒక మైలురాయి నిర్ణయంలో సీఐఎస్ఎఫ్ యొక్క మొదటి ఆల్-మహిళా బెటాలియన్‌ను ఏర్పాటు చేయడానికి హోం మంత్రిత్వ శాఖ ఆమోదించింది. 53వ సీఐఎస్ఎఫ్ దినోత్సవం సందర్భంగా హోం మంత్రి

మిగతా 2 లో

## ఆలయాల్లో పాలకవర్గ నియామకానికి నోటిఫికేషన్

మొత్తం 546లో 408 కమిటీలకు ప్రకటన

ఇంకా పెండింగ్ లో 81 అడ్మినిస్ట్రేషన్లు



.. వివరాలు 2లో

## సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన తెలంగాణ బీజేపీ

### అసెంబ్లీల వారీగా నేతలు పాదయాత్రలకు నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మూసీ పరివాహక ప్రాంతంలో గడపాలని సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను తెలంగాణ బీజేపీ స్వీకరించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి అసెంబ్లీల వారీగా బీజేపీ నేతలు పాదయాత్రలు చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ పాదయాత్రకు సిద్ధమయ్యారు. పాదయాత్రలతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించారు. అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూ ఈనెల 15వ తేదీన లేదా? 16వ తేదీన మూసీ పరివాహక

మిగతా 2 లో





02

## జిల్లాల వారిగా వ్యవసాయ అవగాహన ఎగ్జిబిషన్లు

వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్



తెలంగాణ బ్యూరో, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుదవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక. కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సందూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సందూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సందూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రి ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది. రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వ్‌సర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్ కూటమికి పరీక్ష లాంటివే.



## మహిళా బెటాలియన్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం



**మొదటి పేజీ తరువాయి**

అమిత్ షా ఆదేశాల మేరకు ఫోర్స్‌లో మొత్తం మహిళా బెటాలియన్‌ల ఏర్పాటు ప్రతిపాదన ప్రారంభమైంది. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌లో దేశానికి సేవ చేయాలనుకునే మహిళలకు సీఐఎస్ఎఫ్ ప్రాధాన్యత ఎంపికగా ఉంది, ప్రస్తుతం ఫోర్స్‌లో ఏడు శాతానికి పైగా ఉన్నారు. మహిళా బెటాలియన్‌ను చేర్చడం వల్ల దేశవ్యాప్తంగా మరింత మంది ఔత్సాహిక యువతులు సీఐఎస్ఎఫ్ లో చేరి దేశానికి సేవ చేసేలా ప్రోత్సహిస్తారని మా ప్రతినిధి నివేదించారు. ఇది సీఐఎస్ఎఫ్‌లోని మహిళలకు కొత్త గుర్తింపునిస్తుంది. సీఐఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం ముందస్తు నియామకం, శిక్షణ మరియు కొత్త బెటాలియన్ యొక్క ప్రధాన కార్యాలయం కోసం స్థలాన్ని ఎంపిక చేయడం కోసం సన్నాహాలు ప్రారంభించింది. వీఐపీ భద్రతతో పాటు విమానాశ్రయాల భద్రత, ఢిల్లీ మెట్రో రైల్ విధుల్లో కమాండోలుగా బహుముఖ పాత్రలు నిర్వహించే సామర్థ్యం ఉన్న ఎలైట్ బెటాలియన్‌ను రూపొందించేందుకు ఈ శిక్షణ ప్రత్యేకంగా రూపొందించబడుతోంది.

## ఆలయాల్లో పాలకవర్గ నియామకానికి నోటిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): దేవాదాయ శాఖలో ఆలయాలకు పాలకవర్గాలను నియమించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 546 కమిటీలు ఉండగా ప్రభుత్వ పరిధిలో 56 కమిటీలు, ధార్మిక పరిషత్ (రెనోవేషన్ కమిటీ) పరిధిలో 118, కమిషనర్ పరిధిలో 372 కమిటీలు ఉన్నాయి. గవర్నమెంట్ పరిధిలోని 27 కమిటీలు, ధార్మిక పరిషత్ పరిధిలో 41, కమిషనర్ పరిధిలో 340 ఆలయ కమిటీలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. కోర్టు స్టేలో 47 కమిటీలు, 10 కమిటీలకు మినహాయింపు ఇచ్చింది. 81 కమిటీలను ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. అందులో గవర్నమెంట్ పరిధిలో 22 ఉండగా, ధార్మిక పరిషత్ పరిధిలో 59 ఉన్నాయి. నోటిఫికేషన్ వేసిన కమిటీలను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, ఇప్పటికే 408 కమిటీలకు నోటిఫికేషన్ ను ప్రభుత్వం ఇవ్వడంతో సగానికి పైగా కమిటీలను నియమించినట్లు దేవాదాయ అధికారులు తెలిపారు. పెండింగ్ లో ఉన్న 81 కమిటీలకు సైతం త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనున్నట్లు తెలిసింది.

**పది ఆలయాలకు పాలకవర్గాల్లేవ్**

రాష్ట్రంలోని పది ఆలయాలకు ప్రభుత్వం మినహాయింపు ఇవ్వడంతో కమిటీలను పెండింగ్ లో ఉంచామని అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ లోని వీర హనుమాన్ ఆలయం, బాకారంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి టెంపుల్, ఆదిలాబాద్ పట్టణంలోని రామచంద్ర గోపాలకృష్ణ మఠ్, ధార్మిక పరిషత్ (రెనోవేషన్ కమిటీ) ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి పరిధిలోని రాయదుర్గంలోని లక్ష్మణ్ జీ మహారాజ్ ఆలయం, ఆదిలాబాద్ లోని మార్వాడీ పంచాయత్ భవన్ ధర్మశాల, భువనగిరి జిల్లా అనంతారంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం, నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, కరీంనగర్ గణేష్ నగర్ లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, ఆదిలాబాద్ లోని మంగంమఠ్ ఆలయాలకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.

## నకిలీ మెడిసిన్ తయారీపై సర్కార్ స్పెషల్ ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిర్యాదు చేయొచ్చు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**నిబంధనలు పాటించని వారిపై కొరడా**

మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

**రోగులకు నాణ్యమైన మందులు.**

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు.

## విద్యా దినోత్సవంలో పాల్గొననున్న 14 వేల మంది విద్యార్థులు

### ఈ నెల 14న ప్రారంభంకానున్న ప్రజాపాలన విజయోత్సవం



హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజా ప్రభుత్వం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న హైదరాబాద్‌లో ప్రజా విజయోత్సవం లేదా ప్రజాపాలన విజయోత్సవం ప్రారంభం కానుంది. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ ప్రారంభోత్సవ వేడుకలో సుమారు 14,000 మంది పాఠశాల విద్యార్థులు హాజరైన విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాపరమైన మద్దతును పెంపొందించేందుకు గత ఏడాది కాలంలో అమలు చేసిన పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నారు. ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, బుర్రా వెంకటేశం, సెక్రటరీ శరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నేతృత్వంలోని మోడల్ అసెంబ్లీ సాంస్కృతిక కార్యక్రమం, విద్యారంగంలో ఇటీవలి పరిణామాలను ప్రదర్శించే ఆడియో-విజువల్ ప్రదర్శన, డిపార్ట్‌మెంట్ కోసం స్మారక సావనీర్‌ను విడుదల చేస్తారు. ప్రతి జిల్లా నుంచి విద్యార్థులు హాజరుకావాలన్నారు. సౌకర్యవంతమైన అనుభవాన్ని నిర్ధారించడానికి, వాతావరణ రక్షణ, నిరంతర విద్యుత్, తగిన సౌకర్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల కోసం ప్రత్యేక వేదిక కోసం ఏర్పాట్లు చేయబడతాయి.

## జిల్లాల వారిగా వ్యవసాయ అవగాహన ఎగ్జిబిషన్లు

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ విస్తరణకు రైతాంగానికి ఆధునిక వ్యవసాయ అవగాహన పెంపొందించేందుకు త్వరలో జిల్లాల వారిగా ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ అంశాలపై తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించడానికి కావాల్సిన నిధులు, పథకఅమలు తీరుతెన్నులపై వ్యవసాయ కార్యదర్శి రఘునందన రావు, వ్యవసాయ డైరెక్టర్ గోపి, సహకార సంస్థల ప్రతినిధులతో సమీక్షా చేశారు. త్వరలోనే జిల్లాల వారీగా యంత్ర పరికరాలు, పనిముట్లు తయారీదారుల సంస్థల సహకారంతో మార్కెట్లలో కొత్తగా వచ్చిన పరికరాలపై రైతులలో అవగాహన పెంపొందించే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లాల యంత్రాంగం ప్రదర్శనకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇస్తున్నామని వ్యవసాయ డైరెక్టర్ గోపి తెలియజేశారు. అంతేగాక మంత్రి ఆదేశాలతో ఈ యాసంగి నుండి రైతులకు అవసరమైన పనిముట్లను, యంత్రాలను, సబ్సిడీపై సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసామని, అందులో భాగంగా జిల్లాల వారీ ఎక్కువ డిమాండ్ ఉన్న పనిముట్లను, యంత్ర పరికరాల జాబితా సిద్ధంచేసినట్లు గోపి తెలిపారు.

## గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

ఉంటే లీగల్‌గా ఫైట్ చేయండి అని సూచించారు. సృజన్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేకి మేనల్లుడు అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే సృజన్ రెడ్డికి వేల కోట్ల కాంట్రాక్టులు వచ్చాయని అన్నారు. రెడ్డి పేరున్న వారంతా నా బంధువులు కాదని తెలిపారు. ఫార్ములా ఈ రేసు స్కామ్‌లో గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. విచారణ నుంచి తప్పించుకునేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. ఇదిలా ఉండగా ఫార్ములా ఈ రేసు పేరుతో రూ.55 కోట్లను విదేశాలకు తరలించిన కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించేందుకు అనుమతి కావాలని గవర్నర్‌కు ఏసీబీ లేఖ రాసిన విషయం తెలిసిందే. గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వం, ఏసీబీ ఎదురుచూస్తోంది.

## మాకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి**

జులై నెలలో ఈ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా జనరల్ ర్యాంకుల జాబితాను సబ్జెక్టుల వారీగా టీజీపీఎస్సీ విడుదల చేసింది. మరోవైపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 1:5 నిష్పత్తిలో జాబితాను విడుదల చేసి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసింది. ఈ క్రమంలో గత అక్టోబర్లో ఫైనల్ ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఇంటింటి సర్వేపై విమర్శలకు మంత్రి పొన్నం కౌంటర్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): ఇంటింటి సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపై బీఆర్ఎస్, బీజేపీ వదంతులను ప్రజలు నమ్మొద్దని అన్నారు. ఇంటింటి సర్వే పై ఎవరికీ ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర సర్వేను పారదర్శకంగా చేపడుతోందని తెలిపారు. సమాచార గోప్యతకు సర్కార్ కట్టుబడి ఉందని సర్వేకు ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ఉద్దేశపూర్వకంగా సర్వేను అడ్డుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. సమాచారం ఇవ్వడం, ఇవ్వకపోవడం ప్రజల ఇష్టమని సర్వేకు వచ్చిన ఉద్యోగులపై దాడులు చేస్తే మాత్రం ఊరుకోబోమని తేల్చి చెప్పారు. అన్ని వర్గాల సూచనలు, సలహాల మేరకే సర్వేలోని ప్రశ్నలను రూపొందించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## రానున్న రోజుల్లో ఏఐ రంగం భారీ పురోభివృద్ధి సాధిస్తుంది

హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రానున్న రోజుల్లో ఏఐ రంగం భారీ పురోభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గ్లోబల్ లాజిక్ సాఫ్ట్ వేర్ ఆఫీసును ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రానున్న నాలుగు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు. తెలంగాణలో పెట్టుబడి దారులకు ప్రభుత్వం అన్నిరకాల సహాయ సహకారాలను అందిస్తుందని వెల్లడించారు. అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ నగరం అనుకూలంగా ఉందని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కూడా ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి,యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12% గా ఉన్నాయని, వాటిని వచ్చే ఐదేళ్లలో 20% చేర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. మలేషియా లో స్థిరపడిన తెలుగు పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## పార్టీ ఫిరాయింపు పిటిషన్ పై హైకోర్టులో పూర్తయిన వాదనలు

**మొదటి పేజీ తరువాయి**

చేయాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ. నరసింహాచార్యులు సవాల్ చేశారు. స్పీకర్ నిర్ణయాల్లో హైకోర్టు జోక్యం చేసుకోకూడదని పిటిషన్లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు, ఫిరాయింపు ఎమ్మెల్యేల తరుపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇదే కేసులో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల అనర్హతపై దాఖలైన పిటిషన్లలో సింగిల్ జడ్జి సరైన ఉత్తర్వులే జారీ చేశారని బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది జే.ప్రభాకర్‌రావు తన వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని వాదించారు. మరోవైపు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల్లో, సభ ఓటింగ్‌లో గానీ పాల్గొనకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాలని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ చేసిన విజ్ఞప్తిని హైకోర్టు ఇంతకుముందే తోసిపుచ్చింది. అనర్హత పిటిషన్లపై తేల్చకుండా ఇలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తెలిపింది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, శ్రీహరి ల పైన అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్ లపై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## తెలంగాణలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**మొదటి పేజీ తరువాయి**


భోగీలు పట్టాలు తప్పాయి. దీంతో పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే సిబ్బంది మరమ్మతులు ప్రారంభించింది. గూడ్స్ రైలు బోగీలు పట్టాలపై పడిపోవడం వల్ల వాటిని తొలగించేందుకు సమయం పడుతుందని.. బుధవారం ఉదయం వరకు రైళ్ల రాకపోకలు కొనసాగే అవకాశం లేదని అధికారులు తెలియజేశారు. ఎక్కడికక్కడ రైళ్లు నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన తెలంగాణ బీజేపీ

**మొదటి పేజీ తరువాయి**

ప్రాంతంలో బస చేయాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నేతృత్వంలో లీడర్లు బస చేయనున్నారు. కాగా, ఇటీవల మూసీ పునరుజ్జీవాన్ని వ్యతిరేకించే బీఆర్ఎస్, బీజేపీ నేతలు మూడు నెలలపాటు ఆ ప్రాంతంలో నివాసం ఉంటే సుందరీకరణ అంశాన్ని పక్కనపెడతానని రేవంత్ రెడ్డి సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ బీజేపీ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది.

## చార్మినార్ పరిసరాల్లో ఆర్కిటెక్చర్ లైటింగ్ కు ప్రభుత్వం అనుమతి



హైదరాబాద్, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ పరిసరాల్లో ఆర్కిటెక్చర్ లైటింగ్ ప్రాజెక్టుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నయాపూల్ నుంచి చార్మినార్, లాడ్‌బజార్ పరిసరాల్లో ఆర్కిటెక్చర్ లైగింగ్ ఏర్పాటు చేయనున్నారు. రూ.18.19 కోట్లతో పనులు ప్రారంభించనున్నారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సౌత్ లో యూత్ పాలిటిక్స్..

దక్షిణాది రాజకీయాలు దేశంలోనే ప్రత్యేకం. ఎందుకంటే జాతీయ పార్టీలకు ఇక్కడ ప్రాధాన్యం ఉండదు. అన్ని చోట్లా ప్రాంతీయ పార్టీలే కీలకంగా వ్యవహరిస్తూ ఉంటాయి. ఈ ప్రాంతీయ పార్టీల నాయకత్వం సహజంగానే కుటుంబాల చేతుల్లో ఉంటుంది. ఒకరి తర్వాత ఒకరు ఆ కుటుంబం నుంచే వారసులుగా వస్తుంటారు. ఈ సారి దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారసులు ఉదయించడం కాస్త ఎక్కువగా ఉండనుంది. సీనియర్ నేతలంతా రిటైర్మెంట్ వయసు దగ్గర పడటంతో వారసుల్ని యువనేతల్ని ప్రోత్సహించబోతున్నారు. తెలంగాణలో రాజకీయాలు ఇప్పటికే స్పష్టమైన మార్పులు వస్తున్నాయి. రాజకీయాల్లో సూపర్ సీనియర్ అయిన కేసీఆర్ ఇక తెర వెనుకనే ప్రధాన పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయి. మరో నాలుగేళ్ల తర్వాత వచ్చే జమిలీ ఎన్నికల నాటికి ఆయన నేరుగా ఫీల్డ్ లోకి వచ్చే అవకాశాలు తక్కువగానే ఉండవచ్చు. మొత్తం బాధ్యత కేటీఆర్, కవితలకే అప్పగించవచ్చు. అందుకే ఇప్పటికే వారికి పూర్తి స్థాయిలో ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు అవకాశం ఇస్తున్నారు. తను సలహాలకే పరిమితమవుతున్నారు. ముందు ముంద కొన్ని సార్లు ప్రజల ముందుకు వచ్చినా కీలక పాత్ర కేటీఆర్‌దే అవుతుంది. కాంగ్రెస్ పార్టీలోనూ రేవంత్ హవా కొనసాగనుంది. బీజేపీలో బండి సంజయ్ వంటి వారే కీలక పాత్ర పోషిస్తారు. అంటే సంప్రదాయ సీనియర్ నేతలు తెర వెనక్కి వెళ్లిపోయినట్లే. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు నాలుగు దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్నారు. అప్పట్నుంచి ఆయనకు పోటీగా చాలా మంది వచ్చారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలా ప్రత్యర్థులు వస్తూనే ఉన్నారు. మరో వైపు చంద్రబాబు మాత్రమే ఉంటున్నారు. తాను మొదటి సారి సీఎం అయినప్పుడు జగన్ నిక్కర్లేసుకుని ఆడుకుంటూ ఉంటారని చంద్రబాబు సెటైర్లు వేస్తుంటారు. చంద్రబాబు రాజకీయాల్లో మాస్టర్. కాలానికి తగ్గట్లుగా యువతతో పోటీ పడుతూ ఆయన ఎప్పటికప్పుడు బౌన్స్ బ్యాక్ అవుతూనే ఉన్నారు. కానీ ఆయన వచ్చే ఎన్నికల నాటికి ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పడం కష్టం. ఆయన వయసు అప్పటికి ఎనభై దరిదాపుల్లోకి చేరుతుంది. ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నా.. ఇప్పటిలా ఆయన నేరుగా క్షేత్ర స్థాయి రాజకీయాలు చేయలేకపోవచ్చు. ఆ బాధ్యతను నారా లోకేష్ తసుకుంటున్నారు. ఇక వైఎస్ వారసుడిగా తెరపైకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి .. ఇప్పటికే ఓ సారి సీఎంగా చేశారు. ముఫ్పై ఏళ్లు నిరాటంకంగా సీఎంగా ఉండాలని ఆయన అనుకన్నారు కానీ .. మొదటికే మోసం వచ్చింది. పవన్ కల్యాణ్ కూడా ఇప్పుడు రేసులో ఉన్నారు. కూటమిలో ఉన్నారు కాబట్టి ఆయన సీఎం పదవిపై ఏమీ చెప్పకపోవచ్చు కానీ రాజకీయాల్లో ఎవరి లక్ష్యమైన ఉన్నతమైన పదవే. అందుకే.. వచ్చే ఎన్నిల నాటికి చంద్రబాబు..తెర వెనుక కీలక పాత్ర పోషిస్తే..తెర ముందు మాత్రం లోకేష్, జగన్, పవన్ లే పోటీ పడనున్నారు. అంటే ఏపీలోనూ యూత్ రాజకీయం నడుస్తుందన్నమాట. తమిళనాడులో వారసత్వ రాజకీయాలకు చాలా ప్రత్యేకత ఉంది. జయలలితకు వారసులు లేకపోడవంతో అన్నాడీఎంకేకు యువనేతల కొరత వచ్చింది. కానీ కరుణానిధి వారసుడిగా స్టాలిన్ తెరపైకి వచ్చారు. ఇప్పుడు స్టాలిన్ వారసుడిగా ఉదయనిధి కూడా వచ్చేశారు. సినీ నిర్మాతగా, హీరోగా తమిళ సినీ పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకున్న ఉదయనిధి తాత, తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని భవిష్యత్ డీఎంకే యువనేతగా ఎదుగుతున్నారు. మొదట డీఎంకే యువత విభాగానికి నాయకత్వం వహించారు. గత ఎన్నికల్లో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మంత్రి పదవి కూడా వచ్చింది. ఇప్పుడు ఏకంగా డిప్యూటీ సీఎం పోస్టులోకి వెళ్లిపోయారు. తన వారసుడిగా ఉదయనిధిని స్టాలిన్ అనధికారికంగా ఖరారు చేసినట్లే అనుకోవాలి. స్టాలిన్‌కు ఇప్పటికే వయసు 70 దాటిపోయింది. తమిళ రాజకీయాల్లోకి కొత్తగా దళపతి విజయ్ వస్తున్నారు. దళపతి విజయ్ సీనియర్ హీరో. ఆయనకు తమిళనాడు వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన భవిష్యత్ లో కీలక నేతగా ఎదిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. తమిళనాట వ్యక్తి ప్రాధాన్య రాజకీయాలు ఎక్కువే. అలాగే ఉదయనిధి స్టాలిన్‌కు రాజకయంగా ఫాలోయింగ్ ఉంది. సినిమాల్లోనూ ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు.కానీ విజయ్ లాగా మాస్ ఇమేజ్ వచ్చే సినిమాలు చేయలేదు. కానీ అనుచరులకు మాత్రం లోటు లేదు . అందుకే తమిళనాడులో వచ్చే రాజకయం అంతా ఈ ఇద్దరి మధ్య హోరాహోరీ పోరుతోనే ఉంటుంది. అంటే తమిళనాడులోనూ యువ రాజకీయమే నడవనుంది. దక్షిణాదిలో ఎంతో మంది సీనియర్లు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు వారిలో చాలా మంది యాక్టివ్ గా ఉన్నట్లే. చంద్రబాబు నాయుడు, కేసీఆర్ , స్టాలిన్ వంటి వారు వచ్చే ఎన్నికల నాటికి క్షేత్ర స్థాయిలో ఇప్పుడున్నంత చురుకుగా పని చేయలేకపోవచ్చు. కానీ యువనేతలు మాత్రం రాజకీయ రంగాన్ని దున్నేయగలరు. వారసులే కాదు.. సొంతంగా రాజకీయాల్లోకి ఎదిగిన వారు కూడా తమదైన ముద్ర వేసే అవకాశం ఉంది.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్ , కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్ మరియు పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, వైద్య శాఖ ల పరిధిలో ఎంతమంది ఎస్సీ ఎస్టీ ఉన్నారు,ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కస్తూరిబా మరియు అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎన్ని పాఠశాలలలో పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని తెలియజేశారు.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు మరియు భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్ టి ఎస్ సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్టీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

# మండల పిఆర్టియు ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు బహుకరణ




నేరేడుచర్ల, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): పిఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల బహు కరణ నేరేడుచర్ల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం అయిన నలుగురు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ బట్టు మధు లింగం శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు మండల శాఖ మండల శాఖ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన బహుకరణ జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఉపాధ్యావృత్తి నీ చేపట్టిన నలుగురు ఉపాధ్యాయులు మీ ఉపాధ్యాయ వృత్తిలో ఆయా పాఠశాలలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను మరియు మంచి క్రమశిక్షణను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చు పేద పిల్లలకు మంచి నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు ఈ సర్వీస్ పుస్తకాలను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి సైదులు మాజీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ మండల సీనియర్ నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి ఎం ఎల్ ఎఫ్ ఎల్ సోమవారం హెచ్ఎం లక్ష్మయ్య బాలు రిటైర్డ్ టీచర్ వీరారెడ్డి ఎంఆర్సి స్టాఫ్ ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి మొదలవారు పాల్గొన్నారుటి యు నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల బహు కరణ నేరేడుచర్ల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండలంలో నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం అయిన నలుగురు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ బట్టు మధు లింగం శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు మండల శాఖ మండల శాఖ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన బహుకరణ జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఉపాధ్యావృత్తి నీ చేపట్టిన నలుగురు ఉపాధ్యాయులు మీ ఉపాధ్యాయ వృత్తిలో ఆయా పాఠశాలలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను మరియు మంచి క్రమశిక్షణను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చు పేద పిల్లలకు మంచి నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు ఈ సర్వీస్ పుస్తకాలను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి బహూకరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి సైదులు మాజీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ మండల సీనియర్ నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి ఎం ఎల్ ఎఫ్ ఎల్ సోమవారం హెచ్ఎం లక్ష్మయ్య బాలు రిటైర్డ్ టీచర్ వీరారెడ్డి ఎంఆర్సి స్టాఫ్ ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి మొదలవారు పాల్గొన్నారు

# భూసారా పరీక్ష పత్రాలు అందచేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి





కన్నాయిగూడెం, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఆస్పిరషనల్ బ్లాక్ ప్రోగ్రాము క్రింద మండలంలో 409 మట్టి నమూనాలను సేకరించి వాటి పరీక్ష పలితాల పత్రాలను, ఈ రోజు ఏటూరు గ్రామములో రైతులకు నలబై మంది రైతులకు అందచేయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి తేజోవతి మాట్లాడుతూ భూసారా పరీక్షల అవష్యకతను మరియు భూసారా పరీక్ష ద్వారా వివిధ పంటలలో ఎరువుల సిఫారసు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 7995050789 ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సన్న రకాలు, దొడ్డు రకాలకు వేరువేరు కేంద్రాలను ప్రభుత్వ సూచనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పిస్తూన్నామని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ధాన్యాన్ని మ్యాచ్చార్, వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా వారికి సూచించాలని, అనంతరం టోకెన్స్ ఇవ్వాలని తెలిపారు. కేంద్రాలలో సరిపడా గన్ని సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, సంబంధిత ఎలక్ట్రానిక్ అన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, నేరుగా రైతు నే కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆన్లైన్ విధానం ద్వారా రైతు యొక్క వివరాలు నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని షెడ్యూల్ ప్రకారము వెంట వెంటనే తరలించాలని, రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేసాము వాటి యొక్క వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ పౌరసరఫరాల శాఖ, డిఆర్డిఓ, ఐకెపి, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్, విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ అధికారి, హార్టికల్చర్ ఏడి మరియాన్న, తొర్రూరు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, మండలాల నుండి తాసిల్దార్లు ఏఈవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేయు దూర విద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డిబార్

హనుమకొండ కేయు, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పి.జి. పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయినట్టు, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ పరిక్షా కేంద్రంలో వీరిని డిబార్ చేసినట్టు, నిబంధనల ప్రకారం వీరి పై చర్యలు ఉంటాయి అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహా చారి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# కలెక్టర్, అధికారులపై దాడి అమానుషం

### దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి






ములుగు జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్, అధికారులపై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) సి. హెచ్. మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను సేకరించడానికి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం కలెక్టర్, మరికొందరు అధికారులు వెళ్లిన క్రమంలో కొంతమంది వ్యక్తులు ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దాడిని ఖండిస్తూ జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించడం జరిగిందని, అధికారులపై అరాచకారంగా ఎక్కడ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులపై దాడి చేయడమే కాకుండా వాహనాలను ధ్వసం చేయడం బాధాకరమని, ఏకంగా కలెక్టర్ పైన దాడి చేయడం తాను ఎన్నడూ చూడలేదని మహేందర్ జి ఆవేదన వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ సమస్యపై యువత గళం ఎత్తాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్




హనుమకొండ, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయాలని చేసే పోరాటానికి, యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ, రాంనగర్ లో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ఎన్నికల అప్పుడే ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరిస్తుందని, ఒకవైపు నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే, రైల్వే రంగంలో మాత్రం రిటైర్డ్ అయిన వాళ్లకు మళ్ళీ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం చేయడం, నిరుద్యోగ యువతను విస్మరించి నట్లు అవుతుందని, రైల్వే రంగాల్లో రిక్రూట్మెంట్ ని బ్యాన్ చేసిందని, యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే దాన్ని పట్టించుకోకుండా, బిజెపి నాయకులు మాత్రం వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని, అసలు సమస్యను చర్చకు రాకుండా, యువత ప్రశ్నించకుండా ఉండేందుకు కోసం సమస్యను పక్క త్రోవ చేస్తున్నారని, మతం పేరుతో రాజకీయాలను చేస్తూ, సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని, ఒకవైపు నిరుద్యోగం ధరల పెరుగుదల తో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, వాటిని నిర్మించడంలో బిజెపి విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం అవుతున్నప్పటికీ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు ఎన్ ,మౌనిక, కర్ణాకర్, అనిల్, సతీష్ ,అశోక్, కుమార్ లు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు

### వైటిసి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): జాకరం ఎస్ఎస్సీటియూ, వైటీసీలో రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలకు, కేంద్ర మంత్రుల రాక, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ల తో కలసి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం (డిఎ-జెజియుఎ)లో భాగంగా తేది.15.11.2024న రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు, గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి ములుగు మండలం లోని జాకరం ఎస్ఎస్సీటియూ, వైటీసీ (ట్రాన్సిట్ క్యాంపస్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో పాటు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొనను న్నారని పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి తో కలసి ములుగు మండలం లోని జాకరం ఎస్ఎస్సీటియూ, వైటీసీ (ట్రాన్సిట్ క్యాంపస్) ను సందర్శించి అధికారులకు దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్రజ్, ఏ టి డి ఓ దేశిరం, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పోలీసు అధికాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం వైపు జిల్లా యంత్రాంగం ఉంటుంది

### – జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్‌లి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందుం టుందని, వారి సంక్షేమం కోసం అన్ని విభాగాలు పనిచేస్తాయని అన్నారు. మహబూబాబాద్, తొర్రూరు డివిజన్లో మొత్తం (46)ఎస్సీ ఎస్టీ కేసులకు ప్రభుత్వం తరఫున వారికి 11 లక్షల 75 వేల రూపాయల నష్టపరిహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతినెల డివిజన్ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ విభాగం తరఫున ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటామని గ్రామస్థాయిలో క్షేత్రస్థాయిలో వారిపై దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు సేఫ్టీ ఎస్సీ ఎస్టీల సంక్షేమం మీద ప్రత్యేక కళాజాతులతో ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో (147) కేసులు నమోదయ్యాయనీ వివిధ కారణాలవల్ల (22) కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు, రేపు ఉదయం (అనగా) నవంబర్ 13 బుధవారం ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లాకు రానున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్ , కృషణవేణి,సైదా నాయక్ డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిసిఒ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సభ్యులు నరసయ్య, సంజీవరావు, కిషన్ నాయక్, అశోక్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన, బయో మెట్రిక్ హాజరు, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా గూగుల్ టైం పాండ్ ఫోటోలను గ్రూపులో పెట్టాలని, వాటిని పరిశీలన చేస్తామని తెలిపారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్‌లో నమోదు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రసవాలు. జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. తల్లికి.కడుపుకోత మంచిది కాదని తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్స్ చేయాలన్నారు. ఐఎమ్ఆర్, ఎంఎంఆర్ రేటును తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించేందుకు, క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ సి డి, డయాబెటిస్, హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న పేషెంట్స్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. 104, 108 సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, జి జి హెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కాలేజ్ సూపరిండెంట్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతాం

### – రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



హనుమకొండ జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ, సంబంధిత శాఖల అధికారు లతో కలసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లను పరిశీలించి, రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. లక్ష్మీపురంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించి, అదేవిధంగా ఆధునిక విధానాలు హంగులతో నిర్మిస్తున్న వరంగల్ టి జి ఆర్ టి సి బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులు అడిగి తెలుసుకోని ఆయా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన



వరంగల్ జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. బల్దియా పరిధిలోని 34 వ డివిజన్ లోని శివనగర్ రామాలయంలో బల్దియా సాధారణ (జనరల్) నిధులు రూ. 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులకు అధికారులు, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేటి వరకు ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటి ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. బల్దియా సాధరణ నిధులతో పాటు, దేవాలయాభివృద్ధికి అవసరమైతే దేవాదయ శాఖ నుంచి కూడా నిధులు అందిస్తామని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. స్థానిక మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి భరోసానిచ్చారు. తాను దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రతీ దేవాలయం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని తెలిపారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట దేవాలయం గోపురం స్వర్ణతాపడం పనులు మొదలయ్యాయని, త్వరలో వేములవాడ దేవాలయ గోపురం స్వర్ణతాపడం పనులు మొదలు పెడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేవాలయాల్లో కనీస వసతుల మీద దృష్టి పెట్టకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందుల ఎదుర్కొన్నారని మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో దేవాలయాలకు వెళ్ళే మహిళా భక్తులు సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఆ మేరకు వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో శివనగర్ రామాలయ్యాన్ని వైభవోపేతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు


# రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం మొగుళ్లపల్లి. మండల పరిధిలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్‌లో గన్ని సంచులు పరిశీలించారు. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఓ వాలియా నాయక్, తహశీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్



ములుగు, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఈరోజు నర్సంపేట భారత రాష్ట్రసమితి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కంటి ఆపరేషన్ అయిన సందర్భంగా వారిని పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్న ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మరియు ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, వీరి వెంట మహమ్మద్ గౌస్ పల్లి మాజీ ఎంపిటిసి జన్నరపు శ్రీనివాస్, మల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చీదర సంతోష్ మరియు చోటు మొహమ్మద్ ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న మండల యూత్ కాంగ్రెస్ నాయకులు

మంగపేట, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగపేట మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువనాయకుడు ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు & ములుగు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ శ్రీ బానోత్ రవి చందరన్న పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ ఈరోజు నమ్మిన పార్టీ నీ వదిలిపెట్ట కుండా మంత్రి సీతక్క జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోకన్న సూచనల మేరకు వారి అడుగు జాడల్లో నడుస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తూ పార్టీ అదేశనుసారం ఎక్కడ బాధ్యత అప్పజెప్పిన నమ్మి ఎటువంటి బాధ్యతను ఇచ్చిన సవాళ్ళను ఎదురోడ్డి మన ప్రియ తమా నాయకురాలు మంత్రి సీతక్క గెలుపు నకు తనవం తుగా కష్టపడీ పని చేసినందుకే కష్టంకు ప్రతిఫలమే ఈరోజు చందరన్న కు చైర్మన్ పదవి అని ప్రతి ఒక్క యువకుడు బాధ్యతతో పనిచేయాలి అని యువజన కాంగ్రెస్ పార్టీ నీ కోరుకుంటున్నాను అని అన్నారు



ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుచదా మల్లయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్సులు చెట్టుపల్లి ముకుందం, బడిశా ఆదినారాయణ, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు, ఎస్సి సెల్ ఉ పాధ్యక్షులు రాజు, యూత్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కబ్బాక లక్ష్మన్, జిల్లా మండల యువజన కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ ను కలిసిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం

హనుమకొండ, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థలల్లో 42 శాతం రిజర్వేషన్, బీసీల కుల గణన వంటి అంశాల అమలులో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల బృందం బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుని మంగళవారం రోజున హైదరాబాద్లో కలిశారు. మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ కమిషన్ చైర్మన్ ను కలిశారు. కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేను స్వాగతిస్తూనే అందులోని కొన్ని ప్రశ్నలు అభ్యంతర కరంగా ఉన్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేలా చూడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. బడ్జెట్లో అత్యధిక నిధులు బీసీల అభివృద్ధి కార్యక్రమాలకు



కేటాయించేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు అయ్యాయి అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పథకాల అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు. మహాత్మ జ్యోతిరావు బాపులే విదేశీ విద్యా నిధి అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

# సమాచార సర్వే ఫార్మ్ లను జాగ్రత్తగా భద్రపరచాలి

### - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై పర్యవేక్షణ
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానాన్ని, అడిగే ప్రశ్నల తీరును, సర్వే ఫార్మ్ లో కుటుంబాల వివరాల నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాల వివరాలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్



రూంను తనిఖీ చేసి, ఏరోజుకారోజు ఎన్యూమరేషన్ బ్లాకుల వారీగా సేకరించిన సమాచార సర్వే ఫార్మ్ లకు పటిష్ట భద్రత కల్పించాలని సూచించారు. ఏ ఒక్క ఫార్మ్ ను కూడా వదలకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, ఆ బాధ్యత మండల స్టాటిస్టికల్ అధికారులు చూసుకోవాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ మల్లికార్జున, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి.. లేదంటే ఆందోళన: సిపిఐ

వనపర్తి జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగోలు నత్త నడకన సాగుతున్నాయని వేగం పెంచాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో సన్న దొడ్డు రకం కొనుగోలుకు 319 కేంద్రాలను తెరవాలని జిల్లా అధికారులు నిర్ణయించారన్నారు. నవంబర్ 11వ తేదీ వరకు 235 కొనుగోలు కేంద్రాలను తెరిచారని ఇంకా 84 కేంద్రాలు తెరవాల్సి ఉందన్నారు. 235 కేంద్రాలను తెరిచినప్పటికీ కేవలం ఎనిమిది కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించటం, నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఖాళీ సంచులు, టార్పలిండ్లు, పాడీ క్లీనర్లు, సన్నవడ్లు గుర్తించే మిషన్లు, కేంద్రాలకు రాలేదని రైతులు చెబుతున్నారన్నారు. గ్రామాల్లో ఆరబెట్టినందుకు రైతులకు కల్లాలు లేక రోడ్లపై ఆరబోస్తే కేసులు పెడుతున్నారని, కేంద్రాల్లో ఆరబెడదామంటే స్థలాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తేమశాతం పేరుతో కేంద్రాల్లో ధాన్యం కొనకపోవటంతో రైతులు సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్కు రూ.



2320, ధర 500 బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ రూ.2100,2200 లకే మిల్లర్లకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సమీకరించి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, జయమ్మ, చిన్న కుర్మయ్య పాల్గొన్నారు.

# ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

### - గ్రంథాలయాలు విజ్ఞాన బండ గారము
### - జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవి చందర్

ములుగు జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారమని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవి చందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే వారోత్సవాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, 14వ తేదీన ముఖ్య అతిథిచే వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ను స్మరించుకునే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 17న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ, 18న వకృత్వ పోటీ, 19 మహిళా దినోత్సవం లో రంగోలి పోటీ, 20న ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, మేధావులు అన్ని రంగాల ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# ఈ నెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు
## - పలు సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 12 (తీన్మార్ న్యూస్): ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి అర్జున్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, పాటకులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. 14వ తేదీన ప్రారంభోత్సవ వేడుక చిన్నారులకు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, 15వ తారీఖున భావంతో కూడిన పద్యాల పోటీ 16వ తారీఖున వకృత్వపు పోటీ 17వ తారీఖున పుస్తక ప్రదర్శన 18వ తారీఖున వ్యాసరచన 19వ తారీఖున మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మహిళలకు విభిన్న కార్యక్రమాలు, 20వ తారీఖున ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం గ్రంథ పాలకురాలు జి మణి మృదుల (9346382604 ,9642600978 )ను సంప్రదించాలని సూచించారు.

# బొగ్గులవాగు ప్రాజెక్టును పరిశీలించిన డ్యామ్ సేఫ్టీ బృందం

మల్హర్ రావుమండలంలోని ఎడ్లపల్లి బొగ్గులవాగు ప్రాజెక్టును సోమవారం డ్యామ్ సేఫ్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో పాటు రాష్ట్ర సాంకేతిక ఇంజనీరింగ్ నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తడి, తూము, కరకట్టను పరిశీలించారు. ప్రాజెక్టు సమస్యలను గుర్తించి, నివేదిక తయారు చేశారు. సదరు నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. దీనిద్వారా ప్రాజెక్టు మరమ్మతులకు అవసరమయ్యే నిధులను విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్పై సభ్యులు చైర్మన్, డ్యామ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ఫీబీ పాండ్యా, రిటైర్డ్ సీడబ్ల్యూపీఆర్ఎస్ డ్యామ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ విజయ్ ట్రీమ్బంక్, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, ఐ అండ్ సీఏడీ హైడ్రాలిక్ డిపార్ట్ మెంట్ పి.రామరాజు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, జీఎస్ఐ జీయాలజిస్ట్ రాజు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ సభ్యులు చీఫ్ ఇంజనీర్ (ఓఅండ్రం),



క్యూసీ, ఎస్ఓఎస్ఓ, నాగేంద్రరావు, చీఫ్ ఇంజనీర్ టి.ప్రమీల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సంధ్యారాణి, కృష్ణకుమార్, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ యాదగిరి, డీఈ సతీష్, ఏఈఈలు పాల్గొన్నారు.

# దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన రంగవల్లి

### - రంగవల్లి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్..

వేములవాడ : ధరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహిళ రంగవల్లి అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడలోని నంది కమల్ వద్దగల నిర్మించిన రంగవల్లి విజ్ఞాన కేంద్రాన్ని అరుణోదయ సంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిజం కాలం నుండి పోరాటం చేసిన గొప్ప వీరవంత రంగవల్లి అని అన్నారు.రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ప్రతి ఒక్కరూ ఉ పయోగించుకోవాలి అని వెల్లడించారు.

దొరల పాలనకి వ్యతిరేఖంగా పోరాటం చేశారు,రంగవల్లి స్ఫూర్తి దాయకం అని అన్నారు.బూర్జువ, భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటలు చేశారని,సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తూ, అదివాసి బిడ్డలకు అండగా నిలబడ్డారు అని కొనియాడారు. రంగవల్లి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలలో పని చేశారు. ప్రగతి శీల సంఘంలో, విప్లవ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజల కోసం అనేక పోరాటం చేసి ప్రాణాలర్పించిన వీరవనిత అని అన్నారు. అనంతరం అరుణోదయ సంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ నిజం కాలం నుండి పోరాటం



చేసిన గొప్ప మహిళ రంగవల్లి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పనిచేస్తూ సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వీరనారి అని కొనియాడారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. రంగవల్లి జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం కావాలని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. పార్టీలు వేరైనా భావాలు వేరైనా ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప స్ఫూర్తి మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థకు మాధవి, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పలువురు రచయితలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేయాలో మీరే చెప్పండి

### - మూడు నెలల్లో వస్తా.. మైక్రో లెవెల్లో రివ్యూ చేస్తా : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
### - 'సంపూర్ణతా అభియాన్' అమలు తీరుపై సమీక్ష

ములుగు: 'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమలులో ములుగు, భూపాలపల్లి జిల్లాలు రాబోయే కాలంలో నెంబర్-1 ర్యాంకు సాధించాలంటే ఏం చేయాలో మీరే చెప్పండి అని, మళ్లీ మూడు నెలల్లో తాను వస్తానని, మైక్రో లెవల్లో రివ్యూ చేస్తానని, ఏమైనా లోపాలుంటే అధిగమించేలా చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం 'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించేందుకు ఆయన ములుగు జిల్లాకు వచ్చారు. ములుగు ఆర్అండ్బీ గెస్ట్హౌస్కు చేరుకున్న బండి సంజయ్కు జిల్లా కలెక్టర్ దివాకరతోపాటు జిల్లా ఉన్నతాధికారులంతా ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి కలెక్టరేట్కు వెళ్లి సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించారు. ఆస్పిరేషనల్ బ్లాక్గా ఎంపికైన




కన్నాయిగూడెంలో విద్య, వైద్యం, ఆర్థిక ప్రగతికి సంబంధించి గత మూడు నెలలుగా అమలవుతున్న కార్యక్రమాల పై ఒక్కొక్కటిగా ఆరా తీశారు. కన్నాయిగూడెం మండలంలో గర్భిణులకు అందించిన సేవలపై ఆరా తీశారు. అలాగే జిల్లాలో రైతు పంట సాగు, సమస్య లపై వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళా పొదుపు సంఘాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం నుంచి తెప్పించిన నివేదికలో కన్నాయిగూడెంలోని పొదుపు సంఘాలకు నయాపైసా కూడా ఇవ్వలే దని ఉందని, మీరేమో అందరికీ ఇచ్చారని చెబుతున్నారని, ఇదేలా సాధ్యమని ప్రశ్నించారు. కంప్యూటర్ మిస్టేక్ పడిందని, సరిచేస్తామని అధికారులు తెలిపారు.

# అధికారులపై దాడి ఘటన.. పోలీసుల అదుపులో 55 మంది

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి కేసులో 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే, దుద్యాల, కొడంగల్, బొంరాస్పేట మండలాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. లగచర్లలో పోలీసులను మోహరించారు. ఫార్మాసిటీ ఏర్పాటుకు స్థల సేకరణ కోసం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో నిన్న ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. ఫార్మాసిటీకి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేని గ్రామస్థులు కలెక్టర్ సహా అధికారులపై కర్రలు, రాళ్లతో దాడిచేశారు. ఈ దాడి నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ తప్పించుకున్నారు. కలెక్టర్, అధికారుల కార్లను రైతులు ధ్వంసం చేశారు. ప్రత్యేకాధికారి వెంకట్రెడ్డిని పట్టుకుని కర్రలు, రాళ్లతో దాడిచేయడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వారి నుంచి తప్పించుకున్న వెంకట్రెడ్డి పొలాల వెంట పరుగులు పెట్టారు. ఆయనను కాపాడేందుకు ప్రయత్నించిన డీఎస్పీ శ్రీనివాస్రెడ్డిపైనా




రైతులు దాడి చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో దాడికి పాల్పడిన 55 మందిని గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 4 రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్

హైదరాబాద్: పేర్లు మారతాయి..కానీ ఆ ఉగ్రమూకల లక్ష్యం ఒక్కటే. భారత్‌లో విధ్వంసాలు సృష్టిస్తూ దేశాన్ని అన్ని విధాలుగా అస్థిరపర్చడమే ఆ ఉగ్రసంస్థల ఉమ్మడి ఎజెండా. నేరుగా సరిహద్దుల్లో భారత్‌తో తలపడలేని పాకిస్తాన్ వంటి శత్రు దేశాలు భారత్‌లోనే ఉగ్రవాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ.. వారికి అవసరమైన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సాంకేతిక, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. ఈ క్రమంలో లష్కర్-ఏ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఏ-మహ్మద్, ఇండియన్ ముజాహిదీన్.. ఇలా ఎన్నో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నించాయి. స్థానికంగా ఉన్నకొందరు యువకులనే మానవ వనరులుగా మార్చుకుని, ఉగ్రవాదం నూరిపోసి విధ్వంసాలు సైతం సృష్టించాయి.ముంబై మారణహోమం, హైదరాబాద్ గోకుల్ చాట్ పేలుడు? ఇలా దేశవ్యాప్తంగా అనేక నగరాలపై ఉగ్రవాద రక్తపు మరకలు ఉన్నాయి. అయితే గత దశాబ్దకాలంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఈ తరహా విద్రోహ చర్యల్ని నిఘా సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత సీమాంతర ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్‌లో కేవలం భద్రతా బలగాలను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు చేస్తుంటాయి. కాశ్మీర్ వెలుపల సామాన్య పౌరులే లక్ష్యంగా భారీ ప్రాణనష్టం సృష్టించేందుకు విధ్వంస రచన చేస్తుంటాయి. ఈ తరహా దుశ్చర్యలను నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగడితే భారీ విధ్వంసాలను అడ్డుకోవచ్చు. ఇప్పుడు తాజాగా అలాంటి ఉదంతమే దేశంలో చోటుచేసుకుంది. హిజ్బ్-ఉత్-తాహిర్ (ఉబీ) పేరుతో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను చాపకింద నీరులా విస్తరిస్తున్నట్టు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఔఎం) గుర్తించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పోలీస్, భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది.దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీర్ (ఉబీ) నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) అప్రమత్తమైంది. ఇస్లామిక్ స్టేట్ (ఖామా) ఉగ్రవాద సంస్థ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని ఔఎం అభిప్రాయపడింది. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హిజ్బ్-ఉత్-తహ్రీర్ సంస్థకు స్లీపర్ సెల్స్ ఉన్నట్లు కేంద్ర ఏజెన్సీ అనుమానిస్తోంది. ఈ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ చురుగ్గా కార్యాకలాపాలు సాగిస్తోంది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ సంస్థ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నదని, అమాయక యువతను ఉగ్రవాద సంస్థల్లో చేరేలా ప్రేరేపించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమీకరించడం వంటి కార్యాకలాపాలకు పాల్పడుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంస్థ జాతీయ భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పుగా పేర్కొంది.జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడం ద్వారా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ దేశాలను స్థాపించడమే హిజ్బ్-ఉత్-తాహిర్ (ఉబీ) ఉగ్రవాద సంస్థ లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వెల్లడించింది. ఇందులో భారతీయ పౌరులను మతం పేరుతో ఆకట్టుకుంటూ మైండ్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చుతోంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుంటోందని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ సంస్థతో సంబంధం ఉన్న పలువురు అనుమానిత ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ ప్రధాన కార్యాలయం లెబనాన్‌లో ఉంది. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం కోసం పనిచేస్తోంది. తాజాగా ఈ సంస్థతో సంబంధం ఉన్న 17 మంది అనుమానిత ఉగ్రవాదులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది.

# బోనస్ ఆపడానికి ఎత్తుగడలు

కరీంనగర్: లంగాణలో రైతులకు బోనస్ చెల్లించకపోవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన మిత్తీతో సహా నొప్పి ఏందని ప్రశ్నించారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు లో ధాన్యం కొనుగోళ్ళను కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు.వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. 'నేషనల్ హైవేపైన వడ్లు పోశారు? ఎన్నాళ్లయింది? వడ్లు కొంటున్నారా? బోనస్ ఇచ్చారా? కనీస మద్దతు ధర ఇస్తున్నారా? తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటున్నారా?"అని అడిగారు. నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, అడ్డికి పావుశేరు బ్రోకర్లకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరికోసి నెలరోజులు అవుతున్నా ఇంకా కొనుగోలు కాలేదని...ప్రతి ఏటా నష్టపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. రైతుల సమస్యలను విన్న బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. మిత్తీతో సహా వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తోందని తెలిపారు. సుతిలి తాడుసహా రవాణా ఖర్చులన్నీ కేంద్రం భరిస్తోందని ఇలాంటి పరిస్థితుల్లో వడ్ల కొనడానికి మీకున్న నొప్పేందని ప్రశ్నించారు.వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని పేర్కొంటూ సర్కార్ గణాంకాలతోసహా వివరిస్తూ కాంగ్రెస్ ను తూర్పారపట్టారు.ఈ వానా కాలం సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత నెల అక్టోబర్ ఒకటో తేదీ నుండే వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినం, అక్టోబర్ నెలలోనే 8 లక్షల మెట్రిక్ టన్నులు, నవంబర్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారు. ఏ నెల ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనాలో కూడా యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. కానీ నవంబర్ 10 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం 20 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనుగోలు చేయలేదన్నారు. రైతులు ఇంత గోస పడుతుంటే ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు కూడా ఓపెన్ చేయలేదంటే ఏమనాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పుడు...6017 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసిర్రు. ఇంకా 1724 కేంద్రాలు ఇంకా ఓపెనే చేయలే.. మరి ఈ ప్రభుత్వాన్ని ఏమనాలన్నారు. గతేడాదితో పోలిస్తే కూడా ఈసారి చాలా తక్కువ వడ్లు కొన్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నారని తెలిపారు. ఈసారి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలే. అందుకే నేను పదేపదే చెబుతున్న. రైతులు, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని... పోనీ వడ్లు రాలేదా? అంటే... ఇప్పటికే 30 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వడ్లు వచ్చినయ్. రైతులంతా నెలరోజులు కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు పోసి ఎదురు చూసిర్రు. రోడ్లపైన రాశులు పోసిర్రు.. అయినా ప్రభుత్వం వడ్లు కొనకుండా అరిగోస పెట్టడంతో విసిగిపోయిన రైతులు అడ్డికి పావుశేరుకు మిల్లర్లకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల: జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం రోజున జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డ్ , రవీంద్రనాథ్ ఠాగూర్ ,కాలని లో మరియు సారంగాపూర్ మండలంలోని లక్మిదేవిపల్లి మరియు రాయికల్ మండలములోని ఆలూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే ప్రశ్నపత్రాన్ని వివరాలను నమోదు చేశారు . అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీవో మధు సుధన్, డిఆర్డిఓ , రఘు వరుణ్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

హైదరాబాద్: తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలకు నిలువెత్తు నిదర్శనం ఫోన్ ట్యాపింగ్ కేసు. ప్రతిపక్షనేతలు, అధికారుల ఫోన్లు ట్యాప్ చేస్తూ వారికి కదలికలపై గత ప్రభుత్వం నిఘా పెట్టింది. అంతేకాదు.. అనుమానం ఉన్న సొంత మా పార్టీ నేతలు కూడా బాధితుల జాబితాలో ఉన్నారనే వాదన కూడా ఉంది. ఇక్కడితో ఆగినా రకంగా ఉండేది. న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే వారు కూడా చాలా మంది ఉన్నారు. ఇంకా లోతుగా విచారిస్తే మరిన్ని సంచలనాలు బయటపడే అవకాశం లేకపోలేదు.బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు వెళ్లాయి. విచారణకు హాజరుకావాలని నోటీసులిచ్చారు పోలీసులు. అయితే ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావుకు ఇటీవల అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేసింది. దీంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఈ కేసులోని నిందుతులంతా స్టేట్మెంట్ ఇచ్చారు. అయితే.. ముందుగానే ఇదంతా గ్రహించిన ఆయన పక్కా ప్లాన్ చేసి అమెరికాకు పరార్ అయ్యారు. అమెరికాలోని ఉన్న తన కుటుంబ సభ్యుల ద్వారా గ్రీన్‌కార్డుకు అప్లై చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ రిజల్ట్స్ రాకముందు నుంచే అమెరికాలో సెటిల్ అవ్వడానికి ఏర్పాట్లు మొదలు పెట్టారు. ఇక కేసు నమోదైన మరుసటి రోజే తిరుపతి మీదుగా చెన్నై వెళ్లి అక్కడి నుంచి ఆయన అమెరికాకు పారిపోయారు.కేసులో ప్రధాన నిందితుడికి అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేయడం విచారణ అధికారులకు ఒకింత తలనొప్పి తప్పదని అనిపిస్తోంది. అయితే.. అధికారులు కూడా ప్లాన్ బీ రెడీ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఆయన కార్డుకి ఎప్పుడు అప్లై చేశారు? పర్మిషన్ ఎప్పుడు వచ్చింది అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా ఇంటర్ పోల్‌కు అందించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.దీనికి సీబీఐ సాయం కూడాకోరే అవకాశంఉంది. మొత్తానికి గ్రీన్‌కార్డు మంజూరుతో కేసు విచారణ మరోమలుపు తిరిగిందనే చెప్పాలి.

# ఆరోగ్య శ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలి

**ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**సీఎం సహాయ నిదితో నిరుపేదలకు ఆర్థిక భరోసా**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

ఆరోగ్యశ్రీ సేవలను పొందండం ప్రజలు హక్కుగా భావించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రు. 48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు.57.18 లక్షలు మొత్తం రు.1 కోటి 5 లక్షల విలువైనసీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు.సీఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ..ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు..ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించండం ప్రభుత్వ బాధ్యత గా భావించి సీ ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు, ఆరోగ్య శ్రీ తో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని, అలాగే ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు.ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు సీ ఏం సహాయ నిది తోడ్పడుతుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను.. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్థి రమేష్, జితేందర్ యాదవ్, కొంద్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# లత హత్య అత్యంత దారుణం

**వరకట్న వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**మహిళలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం**

**ప్రభుత్వాలు స్పందించి చిత్త శుద్ధితో ప్రజలకు అవగాహన కల్పించాలి**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి**

జగిత్యాల: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం బిడ్డ చంద లత (పోగుల లత) నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట గ్రామంలో ఈనెల 8 శుక్రవారం జరిగిన వరకట్న వేధింపుల హత్యకు గురి కావడం అత్యంత దారుణమని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజ గోపాల్ లు అన్నారు. వరకట్న చావులు, వేధింపులు ఇకనైనా ఆగిపోవా లని, లత మరణమే చివరి మరణం కావాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు రోజులుగా పోగుల లత అలియాస్ చంద లత హత్య పట్ల వారు రేచపల్లితో పాటు హత్య జరిగిన రేవోజీపేట గ్రామాలలో పర్యటించి లత హత్యకు గల బలమైన కారణాలపై ఆరా తీశామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రేవోజీపేట మహిళలు సైతం కన్నీరు మున్నీరుగా విలపిస్తూ లత హత్య పై పూర్తి వివరాలు తెలిపినట్లు వారు వెల్లడించారు. దస్తూరాబాద్ ఎస్సై శంకర్, సి.ఐ. సైదారావు, నిర్మల్ డీఎస్పీ అల్లూరి గంగారెడ్డి లను కూడా కలిసి లత హత్య పట్ల సరైన విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరినట్లు వారు వివరించారు. లత హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు చేసిన కుట్రలను కూడా వారు తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు.మృతురాలి కుటుంబ సభ్యులు, రేచపల్లి గ్రామస్తుల నిర్ణయం మేరకు శవాన్ని రీ - పోస్ట్ మార్టం కూడా చేయించాల్సి వస్తుందని వారు పోలీస్ అధికారులకు తేల్చి చెప్పారు. పథకం ప్రకారమే లతను గొంతు పిసికి, చిత్ర హింసలతో హత్య చేసి బాత్ రూంలో ఆత్మ హత్య చేసుకుందని చిత్రీకరించారని వారు ఆరోపించారు. ధన బలంతో డబ్బును ఎదజల్లి హంతకులు బయటికి వస్తారని వారితో ఏకంగా రేగోజీ పేట గ్రామస్తులే వాపోయారని తెలిపారు. లత అత్తగారి ఇంటివాళ్ళతో పాటు ఆ గ్రామస్తులు,చివరికి పోలీసులు సైతం మృతురాలి తల్లి - తండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారు ఎవరు కూడా రాకముందే శవానికి పంచనామా నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పక్కా పకడ్బందీ ప్రణాళికతో పాటు బలమైన ధన- రాజకీయ - పైరవీల శక్తుల ద్వారానే ఈ హత్య గావించినట్లు రేవోజిపేట లో నిర్వహించిన నిజ - నిర్ధారణలో వెల్లడైందని తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి సరైన పద్ధతి లో పారదర్శకంగా విచారణ చేపట్టనిఎడల ఉన్నతాధికారులతో పాటు అవసరం అయితే న్యాయస్థానం ద్వారా కేసు పునర్విచారణ తో పాటు శవానికి రీ - పోస్ట్ మార్టం కూడా చేయించ డానికి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ప్రజా సంఘాల వారు, గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడ రాజన్న, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్,సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ఖానాపూర్ డిటీఫ్ నాయకులు గొలుసుల నర్సయ్య, భారతీయ నాస్తిక సమాజం నాయకులు బొమ్మేన రాజ్ కుమార్, సామాజిక ఉద్యమ కళాకారులు బొమ్మెన రాకేష్ లతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు లత హత్యపై సరైన విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని, ఇలాంటి వరకట్నపు హత్యలు, చిత్ర హింసలు, వేధింపులు మరెక్కడా జరుగకుండా ఈ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకొని, ప్రజల్లో తగుఅవగాహన కల్పించాలని డిమాండ్ చేసినట్లు వారు పేర్కొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు

**- బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షులు వేముల కిషన్ రావు**

హైదరాబాద్ : బ్రాహ్మణ సంక్షేమ వేదిక చతుర్థి వార్షికోత్సవం గోసంబరం..కార్తీక వనభోజనాలు ఎల్బీనగర్ లోని సువర్ణ భారతి గోశాల లో ఘనంగా జరిగాయి..ఈ సందర్బంగా బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షులు వేముల కిషన్ రావు మాట్లాడుతూ చిన్న చిన్న గుడు లలో పూజారులుగా పనిచేసే వారందరి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా వైద్య మందక పేదబ్రాహ్మణ లు గ్రామాల్లో లో ఇబ్బందుల గురవుతున్నారని వారందరి సంక్షేమం కోసం 40 కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఒప్పందం కుదుర్చుకొని రాయితీల పై వైద్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవడానికి న్యాయస్థానానికి వెళ్లలేక పోయే వారికి సంక్షేమవేదిక తరపున లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనికోసం న్యాయ నిపుణులు,మాజీ జడ్జిలతో సంప్రదించి పరిష్కారం మాకే కార్యాచరణలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా లేని బ్రాహ్మణ మహిళలు కోసం ఉపాధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు అందులో బాగంగా సంక్షేమ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా వివాహ సమస్యలు ఎదుర్కొంటున్న అబ్బాయిలు అమ్మాయిల కోసం సంక్షేమ వేదిక తరపున వెబ్సైట్ ఓపెన్ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంగారయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అన్యమతస్తులు మన ధర్మంపై దాడి చేయడం వారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపు ఇచ్చారు. తిరుపతిలో అన్య మత ప్రచారంజరుగుతుందని మన ధర్మంపై దాడులు జరుగు తున్నాయని.వారి నుండి కాపాడుకోవలసిన ప్రతి ఒక్క హైందవుడి పై ఉందన్నారు . ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద ని ఆయన పిలుపునిచ్చారు ధర్మాన్ని కాపాడితే అది మన కాపాడుతుందని అన్నారు ముఖ్యంగా గో సంరక్షణ చేపట్టవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు తిరుపతి రాజమండ్రి లో పెద్ద ఎత్తున గోశాల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు . అన్య మతస్తులు ధర్మం పై దాడి జరిపితే చట్ట పరనీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎం లక్ష్మి నరసింహ శర్మ, డిపి ప్రసాద్ శర్మ, ప్రత్యేక ఆహ్వానితులుగా దివ్య మాలిని, రవికుమార్, సభాధ్యక్షులుగా వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వి వెంకట కిషన్ రావు,మహిళా అధ్యక్షురాలు పావని శర్మ, తెలంగాణ జోన్ అధ్యక్షులుచొప్పకట్ల రాము, రాయలసీమ సండేల్ చంద్రశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ జోన్ మిత్తిపాటి రామం తదితరులు పాల్గొన్నారు

# స్థానిక పత్రికల పట్ల తీవ్రమైన వివక్ష తగదు

**డబ్ల్యూజేఐ రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్**

పెద్దపల్లి: కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో స్థానిక పత్రికల పట్ల వివక్ష కొనసాగుతోందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ అన్నారు. అక్రిడిటేషన్లు, రేటుకార్డ్ విషయంలో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఆరోపించారు. పెద్దపల్లిలోని డబ్ల్యూజేఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్ తో కలిసి నరేష్ మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని స్థానిక పత్రికల యాజమాన్యాలు భావించాయని, అయితే గడచిన పదేళ్ల కాలంలో స్థానిక పత్రికల పరిస్థితులు మరింత దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయ ప్రాపకంతో, పైరవీలతో కొందరు మాత్రమే పెద్ద పత్రికల ముసుగులో లబ్దిపొందారని, విలువలతో నిత్యం పత్రికలు వెలువరిస్తున్న వారికి మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు. 12న హైద్రాబాదు నాగోలులోని శుభం కన్వెన్షన్ హాలులో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు అక్రిడిటేషన్లు రేటుకార్డు విషయంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నరేష్ తెలిపారు. ఈ సదస్సులో స్థానిక పత్రికల యాజమాన్యాల నుండి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు వివరించారు. స్థానిక పత్రికల యాజమాన్యాలకు గుర్తింపు, గౌరవం దక్కేంతవరకు డబ్ల్యూజేఐ పోరాడుతుందని నరేష్ స్పష్టం చేశారు. స్థానిక పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనునిత్యం ప్రభుత్వంతో సంప్రదింపులు, ఉద్యమాలు జరుపుతామన్నారు. 12వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాల సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నరేష్ పిలుపునిచ్చారు.

# సర్వేపై ప్రజల పెదవిరుపులు...

హైదరాబాద్: తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే పై జనాభిప్రాయం వింతగా కనిపిస్తుంది. సమగ్ర సర్వే పై ప్రజలు పెదవి విరుస్తున్నారు. సర్వే వల్ల తమకు ఉపయోగం ఏంటన్న ప్రశ్న కుటుంబాల నుంచి ఎదురవుతుంది. ప్రభుత్వ పథకాలు ఇస్తారంటే ప్రజలు ఆసక్తిని సాధారణంగా కనపరుస్తారు. కానీ ఉత్తుత్తి సర్వే వల్ల తమకు ప్రయోజనకరమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. ఎందుకీ ఉపయోగం లేని సర్వేలంటూ ప్రజలు అక్కడక్కడా సిబ్బందిపై తిరగబడుతున్నారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వెనుదిరుగుతున్నారు ప్రభుత్వ సిబ్బంది. ఇప్పటికే తెలంగాణలో చాలా ప్రాంతాల్లో నివాస ప్రాంతాలను సిబ్బంది గుర్తించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేశారు. మూడు రోజుల పాటు స్టిక్కర్లు వేసే కార్యక్రమం జరిగింది. ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయులు వస్తుండటం దాదాపు యాభై ప్రశ్నలకు పైగానే వేస్తూ సమాధానాలు చెప్పమని అడుగుతుండటంతో కొంత విసుగుకు ప్రజలు లోనవుతున్నారు. ఒక్కో కుటుంబం వద్ద గంట సేపు ప్రశ్నలకే పడుతుండటంతో వారు కొన్నింటికి సమాధానం చెప్పలేక మరికొందరు తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఈ సమగ్ర సర్వే ఎందుకు జరుగుతుందన్నది ప్రజలకు ఎన్యుమరేటర్లు వివరించలేక పోతున్నారు. దీంతో ఎందుకొచ్చిన సర్వే అంటూ వారు విసుగు చెంది ఏదో సిబ్బంది అడిగిన ప్రశ్నలకు కొన్నింటికి మాత్రమే సమాధానం ఇచ్చి మిగిలిన వాటికి దాటవేస్తున్నట్లు తెలిసింది. సమగ్ర సర్వే వల్ల బీసీలకు మాత్రమే ప్రయోజనం అన్న టాక్ బాగా పడిపోయింది. సర్వే వల్ల తమకు గతం నుంచి అందుతున్న పథకాలు రాకుండా ఎక్కడ పోతాయోనన్న ఆందోళన కూడా ప్రజల్లో ఉంది. ఆధార్ కార్డు నెంబరు ఇచ్చేందుకు కూడా కొందరు ఇష్టపడటం లేదు. ఇక తమ ఆదాయం విషయంలో కూడా స్పష్టత రాకుండా పోయింది. ఆదాయం తమకు వచ్చేది చెబితే ప్రభుత్వ పథకాలు అందవేమోనన్న భయం ప్రజల్లో నెలకొంది. ఇప్పటికే కొన్ని పథకాలు అందకుండా పోయాయి. దీంతో తమ పూర్తి వివరాలను అందించేందుకు పెద్దగా ఇష్టపడటం లేదు. దీంతో అసలు ప్రభుత్వ ఆలోచన నెరవేరుతుందా? ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా? అన్న సందేహం నెలకొంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో అయితే తమకు ఉన్న పొలం వివరాలను కూడా సక్రమంగా చెప్పడం లేదు. ఎన్ని ఎకరాలుంటే రైతు భరోసా ఇస్తుందో ఏ ప్రభుత్వం అని సందేహం పట్టిపీడుస్తుండటంతో తమకు ఎన్ని ఎకరాలున్నదీ ఎన్యుమరేటర్లకు చెప్పడానికి ఇష్టపడటం లేదు. ఇక సొంత ఇల్లు విషయంలోనూ అసలు నిజం చెప్పకుండా కొందరు దాచేస్తున్నారు. మరికొందరు మాత్రం తమ కొడుకు పేరు, కుమార్తెల పేర్ల మీద ఇల్లు ఉందని చెబుతూ తప్పించుకుంటున్నారు. అందుకే తమ వ్యక్తిగత వివరాలను చెప్పడానికి ఇష్టపడకపోవడంతో ఈ సర్వే అసలు లక్ష్యం నెరవేరే అవకాశం లేదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కులగణన ను స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? కులగణను స్వాగతిస్తున్నామని పాజిటివ్ గా మాట్లాడుతూనే రాజకీయ, ఆర్థిక నేపథ్యంపై ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తౌందని, బలహీన వర్గాలకు, ఆడబిడ్డలకు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ హామీలు ఇచ్చి మోసం చేసిందని తెలిపారు. కొత్త హామీలు దేవుడెరుగు కానీ ఉన్నవాటిని కూడా రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేసిందని, వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు. చేతి గుర్తుకు ఓటేస్తే, చేతివృత్తులవారి గొంతు కోసిందని మండిపడ్డారు. ఇప్పుడు బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో నాటకం ఆడుతోందని ఆరోపించారు. సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారని అన్నారు. జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని పొంగులేటి అంటున్నారని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని చెప్పారు. రూ.3 లక్షల బీసీల ఫీజు రీ అంబర్స్మెంట్, బీసీ గురుకులాలు, బీసీ డిగ్రీ కళాశాలలు ఎటు పోయాయని అడిగారు.చేసిన మోసానికి రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ చిత్తశుద్ధిపై తమకు అనుమానాలు ఉన్నాయని, 60 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి బీసీలకు ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. బీసీ డిక్లరేషన్ పై బీసీలను చైతన్యం చేస్తామని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ డిక్లరేషన్ లపై వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తమ ఎమ్మెల్యేల పై దాడి చేస్తున్నారని, దమ్ముంటే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చెప్పారు. సిగ్గు ఎగ్గు, నీతి, లేకుండా రేవంత్ రెడ్డి దగుల్బాజీ మాటలు మాట్లాడా డని మండిపడ్డారు. మహారాష్ట్రకు వెళ్లి చేయని పనులు, చేసినట్లు చెప్పారని విమర్శించారు. రైతులకు 500 బోనస్ ఇచ్చినట్లు మహారాష్ట్రలో చెప్పారని, అది నిరూపిస్తే తాము రాజీనామా చేస్తామన్నారు. 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసేదాకా వెంటపడతామని హెచ్చరించారు.

## సీఐటీయూ చొరవతో కుదిరిన హమాలిల రేట్ల ఒప్పందం



గోవిందరావుపేట : హమాలీ కార్మికులు పెంచిన హమాలి రేట్ల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మిల్లర్లకు హమాలీలకు మధ్య సోమవారం చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవంబర్ 2024 నుంచి అక్టోబర్ 2026 వరకు రేట్ ల ఒప్పందం ఖరారు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రైస్ మిల్లర్స్ అమాలి మేస్త్రీలు ఈ చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం హమాలీ సంఘం సంఘం అధ్యక్షుడు మందడి అనంతరెడ్డి, ఇడ్లీ రాము మాట్లాడుతూ.. ఈ ఒప్పందం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని 23 రకాల పనులకు సంబంధించిన రేట్ల ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం గతంలో కంటే 18 శాతం పెంచుకున్నట్లు వివరించారు. ఈ చర్చలో హమాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు గుండు రామస్వామి సంగం నాయకులు ఏ లింగయ్య , అజ్మీర నరసింహ ,బర్ల నర్సిరెడ్డి ,చందర్రావు, కల్తి నరేష్, కట్టయ్య ,ఎం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని పడిగాపులు

మహబూబ్ నగర్: ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు ధాన్యం అమ్ముకోవడం పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం ప్రకటనటకు క్షేత్రస్థాయి పరిస్థితులకు అస్సలు పొంతన లేకుండా ఉంది. కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు కానీ ధాన్యాన్ని కొనుగులు చేయడం లేదు. దీంతో రోజుల తరబడి ధాన్యం రాశులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. మిల్లులు కేటాయించకపోవడమే ప్రధాన సమస్యగా ఉన్నట్లు తెలుస్తోంది.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వానాకాలంలో రైతులు పెద్ద ఎత్తున వరిపంట సాగుచేశారు. అదే స్థాయిలో రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహకలు చేస్తోంది. ఈసారి మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతులు ప్రభుత్వానికి అమ్మాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆలస్యం కావడం, చేసిన ప్రాంతాల్లో కొనుగోళ్లు జరపకపోవడం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితులను అదునుగా భావించిన వ్యాపారులు గద్దల్లా చేలల్లో వాలిపోతున్నారు. కోతలు జరుగుతుండగానే రైతులతో బేరాలు ఆడుతున్నారు. వరి ధాన్యం పచ్చిగా ఉండగానే మద్దతు ధరకు దిగువకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. తక్షణమే నగదు, తేమ శాతం లెక్కలు లేకుండా కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు సైతం ఆ కష్టాలు అన్ని తప్పుతాయని ఎంతకో కొంతకు అంటూ వారికే అమ్మేస్తున్నారు.ఇక ప్రభుత్వ కోనుగులు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకుందామనుకున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఆలస్యంగా కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఇప్పటివరకు కొనుగోళ్లు జరపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా ధాన్యాన్ని ఎండబెట్టి ఎదురుచూ స్తున్నమని అన్నదాతలు చెబుతున్నారు. కల్లాలు లేక ధాన్యాన్ని అరబోసేందుకు అన్నదాతలకు స్థలం దొరకడం లేదు. ఈ నేపథ్యంలో ఎండిన ధాన్యాన్ని త్వరగా కొంటే మిగిలిన రైతులకు లబ్ధి చేకూర్చేలా ఉంటుదని అన్నదాతలు తెలిపారు. ఇక ఇప్పటికే రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ చేసుకుని కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇచ్చే బోనస్ పట్ల కొందరికి అపోహలు కనిపిస్తున్నాయి. మద్దతు ధర, బోనస్ ఒకేసారి ఇస్తారా లేక రెండు వేర్వేరుగా ఇస్తారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండిటినీ కలిపి ఒకేసారి ఇస్తే బాగుంటుందని? అలా అయితే రైతులు కొంత ఓపిగ్గా అయిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోకే ధ్యానం తీసుకువస్తారని చెబుతున్నారు. అంతా సరిగ్గా ఉంటే వ్యాపారులు, దళారులను నమ్మాల్సిన పరిస్థితి ఉండదంటున్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇంకా ధ్యానం కొనకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని తెలుస్తోంది. ధ్యానం తూకం వేయగానే అక్కడి నుండి లిఫ్ట్ చేసి మిల్లులకు తరలించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం మిల్లులు కేటాయించలేదని తెలుస్తోంది. బ్యాంకు గ్యారంటీల విషయంలో మిల్లర్లు, ప్రభుత్వానికి మధ్య చర్చలు నడుస్తున్నాయి. అందుకే కొనుగోళ్ల అంశంలో జాప్యం జరుగుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దీంతో రోజురోజుకి కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతుండగా? వ్యాపారులు రెచ్చిపోతున్నారు. చేతికందిన పంటను అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అర్భాటంగా ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల్లో ఇంకా కొనడం లేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

# జీహాదీ దాడులపై స్పందించని ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై మతోన్మాద జీహాది శక్తులు దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస స్పందన లేకపోవడాన్ని విచారం వ్యక్తం చేశారు వీహెచ్పీ జాతీయ అధికార ప్రతినిధి శశిధర్. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం జుకల్ గ్రామంలో చౌడమ్మ, సోమన్న ఆలయాలను సందర్శించాడు. రెండు రోజుల క్రితం చౌడమ్మ సోమన్న ఆలయాల పై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అయోధ్యలో రామ మందిరం ప్రాణప్రతిష్ట జరిగిన నాటినుండి ఈరోజు వరకు 700 దేవాలయాలపై దాడులు జరిగినట్లు ఆయన గుర్తు చేశారు. దాడి జరిగిన ప్రతిసారి పిచ్చోళ్ళు చేసినట్లు ప్రభుత్వం చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ దాడులు పిచ్చివాళ్లు చేసే దాడులు కాదు మతోన్మాద పిచ్చితో చేస్తున్న దాడులని అన్నారు. పిచ్చోళ్ళు ఎక్కడ నుండి వస్తున్నారు? హైదరాబాద్ నగరంలో ఎంత మంది పిచ్చోళ్లు ఉన్నారు? వాళ్లకు ఎవరు ఆశ్రయం కల్పిస్తున్నారు? తేల్చాలన్నారు. ఇంకా ఎన్ని దేవాలయాలు ధ్వంసం చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారో ప్రభుత్వం సమగ్రమైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వీహెచ్పీ తరపున డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నించారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయండి. రక్షాపురం వద్ద దేవాలయంపై జరిగిన దాడుల పరంపర ఈరోజు జూకల్ గ్రామం వరకు చేరింది మరి రేపు ఇంకా ఎక్కడో. పోలీసుల వద్ద పూర్తి సమాచారం ఉన్నా కూడా ప్రభుత్వం స్వేచ్ఛ ఇవ్వకపోవడంతో వారు నిందితులను పట్టుకోవడంలో వెనుకాడు తున్నారు. ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇస్తే ఐదు నిమిషాల్లో నిందితులను పట్టుకుని కటకటాల్లో పెట్టేస్తారని అన్నారు. తబ్లికే జమాతే వికారాబాద్ లో ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తే ఆ సమావేశా నికి హాజరైన లక్షలాది మతోన్మాదులు తెలంగాణ వ్యాప్తంగా భాగ్యనగర్ వ్యాప్తంగా అనేక మదర్సాలలో మజీద్ లలో షెల్టర్ తీసుకుని నివాసము ఉంటున్నారని అన్నారు. విద్వేషాలు నూరిపోస్తూ ఉన్నారు దేశంలోనే అంతర్గత కలహాలను సృష్టించాలి బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు భారతదేశంలో తేవాలనే కుట్రలకు తరలేపారు. గతంలో పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము ఇప్పుడు కూడా జూకల్ గ్రామం నుండి డిమాండ్ చేస్తున్నాం మధర్సా, మజీదుల్లో తిష్ట వేసినటువంటి బయట వ్యక్తులు ఎవరో వారి కదలికలు వారు ఎక్కడి నుండి వచ్చానే సమగ్రమైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రోహింగ్యా ముస్లింలకు బంగ్లాదేశి ముస్లింలకు భాగ్యనగరం అడ్డాగా మారిందన్నారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన రోహింగ్య బంగ్లాదేశ్ ముస్లింలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా అనేక అక్రమ కాలనీలు వెలిశాయన్నారు. ఈరోజు జరిగిన దాడులు దేవాలయాల మీద జరిగిన దాడిగా పరిగణలోకి తీసుకోవటం లేదు దేశం మీద దేశ సంస్కృతి మీద ఇక్కడున్న ప్రజల మీద దాడులు చేస్తా ఉన్నారు. ఒక దాడి తర్వాత మరొకటి వారి లక్ష్యం స్పష్టంగా ఉంది హిందూ సమాజానికి మేము ఆపిల్ చేస్తా ఉన్నాం రాజకీయాలు పక్కన పెట్టండి, కుల విధానాలు పక్కన పెట్టండి సమస్య మన ఇంటి వద్దకు వచ్చింది గుమ్మం దాటుతుంది కాబట్టి సనాతన ధర్మం కోసం హిందూ సమాజం ఏకం కావాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిస్తుంది. దేవాలయాల రక్షణ కేవలం ప్రభుత్వాలకు వదిలేసి చేతులు దులుపుకోవడం కాదు దేవాలయాల కమిటీలు కానీ గ్రామస్తులు కానీ యువకులు కానీ దేవాలయాల సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ప్రహరీ గోడలు నైట్ వాచ్మెన్ విధిగా దేవాలయాల కమిటీలు తీసుకోవలసిన చర్యగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా ప్రతి గ్రామాలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ కోరుతుందన్నారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**– అదనపు కలెక్టర్ వేణు**



పెద్దపల్లి: విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 ఆ సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని ఆదాపు కలెక్టర్ పేరు కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవు తుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం ఆపరేటర్లపై ట్రాయ్ కొరడా...

ముంబై: టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెలికాం ఆపరేటర్లు తమ సిమ్ కార్డ్ వినియోగదారుల డేటాను భద్రపరచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తోంది దేశంలో సైబర్ మోసాల కేసులు శరవేగంగా పెరుగుతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త టెక్నిక్‌లను అవలంభిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ మోసాలను అరికట్టేందుకు అనేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తూ వాటి నుంచి బయటపడేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెలికాం ఆపరేటర్లు తమ సిమ్ కార్డ్ వినియోగదారుల డేటాను భద్రపరచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో టెలికాం కంపెనీల కస్టమర్లు మోసగాళ్ల నుండి తప్పించుకోవడం సులభం కానుంది. సిమ్ కార్డులకు సంబం ధించిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఫేక్ కాల్స్, మెసేజ్‌ల నివారణ కు నిబంధనలు మార్చిన ప్రభుత్వం. ఫేక్ కాల్స్ నియంత్రిం చాలని టెలికాం ఆపరేటర్లకు ఆదేశాలను సైతం జారీ చేసింది. సైబర్ కేటుగాళ్లు ఫేక్ కాల్స్, మెసేజ్ ల ద్వారా ప్రజలను మోసం చేసి వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఫోన్‌కి వచ్చే కాల్స్, మెసేజ్‌లను టెలికాం ఆపరేటర్లు ముందే స్క్రీనింగ్ చేస్తారు. ఈ నంబర్లలోని కొన్ని కీలకపదాలను గుర్తించడం ద్వారా, ఆ సందేశాలు, కాల్‌లు వెంటనే బ్లాక్ చేయబడతాయి. సిమ్ కార్డ్ వినియోగ దారులు ఫిర్యాదు చేసినా ఆ మెసేజులు, కాల్ నంబర్లు బ్లాక్ చేయబడతాయి. మోసాన్ని నిరోధించడంలో ఈ దశలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.అంతే కాకుండా మొబైల్ యూజర్లకు ట్రాయ్ మరో హెచ్చరికను కూడా జారీ చేసింది.ప్రస్తుతం పెద్ద సమస్యగా తయారైన సైబర్ క్రైమ్స్ విషయంలో మొబైల్ యూజర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని 'టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' హెచ్చిరికలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు బాధితులను మోసం చేయడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో ఇంటర్నెట్ కనెక్షన్ నిలిపే స్తామని బెదిరిస్తారు. బాధితుడు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడు తున్నాడంటూ పేర్కొంటారు.దీంతో కొందరు అమాయకులు కొందరు భయపడి నేరగాళ్ల చెప్పినట్లు వింటారు, భారీగా డబ్బు ముట్ట జెప్పు తుంటారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్).. షేర్ చేసిన ఒక వీడియోలో ఇలాంటి స్కామ్‌కు సంబంధించిన సంఘట నను చూడవ చ్చు. ప్రతి ఒక్క మొబైల్ యూజర్ తెలియని నంబర్స్ నుంచి వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని..సంచార్ సాథీ పోర్టల్‌ని ఉపయోగించి ఏవైనా అనుమానాస్పద కాల్‌లను నివేదించాలని ట్రాయ్ పేర్కొంది. 2024 జనవరి నుంచి ఏప్రిల్ వరకు డిజిటల్ అరెస్ట్ స్కామ్ కారణంగా బాధితులు సుమారు రూ. 120.3 కోట్లు నష్టపోయి నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబర్ 27న మన్ కీ బాత్ 115వ ఎపిసోడ్ సందర్భంగా ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ప్రజలతో పంచుకున్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ 2024 మొదటి మూడు నెలల్లో దాదాపు 7.4 లక్షల సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందుకు న్నట్లు ప్రకటిం చింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు లేదా సైబర్ నేరగాళ్లు బాధితులకు ఫోన్ చేసి డ్రగ్స్ కు సంబంధించిన నేరంలో మీ ప్రమేయం ఉందని భయపెడతారు. టెక్నాలజీను ఉపయోగించి వీడియో కాల్స్ ద్వారా నకిలీ కోర్టులను, న్యాయమూర్తులను ఏర్పాటు చేస్తున్నారు. అరెస్టు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉండాలంటే డబ్బు చెల్లించాలని.. భారీ మొత్తంలో దండుకుంటున్నారు. కాబట్టి ఇలా మోసం చేసేవారు మీకు ఎప్పుడైనా ఫోన్ చేసి బెదిరిస్తే..తప్పకుండా సమీపంలోని పోలీసు లకు ఫిర్యాదు చేయాలి. సంచార్ సాథీ పోర్టల్‌ని సందర్శించాలని ట్రాయ్ పేర్కొంది.

# కేసీఆర్ సర్వే రిజల్ట్స్ ఎక్కడ,,,

వరంగల్: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పేరిట తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై ఈ సర్వేలో సమాచారాన్ని సేకరించనుంది. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అయితే, అందుకు కేంద్రం సుముఖంగా లేకపోవడంతో.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పౌరులకు సంబంధించి కులాలవారీగా సమగ్ర వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడమే కులగణన ముఖ్య ఉద్దేశం. కులాల వారీగా తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సర్వే ద్వారా కుటుంబ వివరాలతో పాటు, కులగణన కూడా చేయడం కూడా సులభం అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు అంధించడంలో మార్గం సుగమమం అవుతుంది. అయితే దీన్ని ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై, సర్వేపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సమగ్ర కుటుంబ సర్వే జరిపేందుకు ప్రశ్నల జాబితాను ప్రభుత్వం ముందే ప్రకటించింది. దానికి ఎలాంటి డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన పనిలేదని అధికారులు, మంత్రులు స్పష్టం చేశారు. అయితే సర్వేకు వెళ్లిన ఎన్యూమరేటర్లు.. సులువుగా తమ పని జరగడం కోసం, రికార్డుల ఎంట్రీ ఈజీ అవడంకోసం డాక్యుమెంట్లు చూపించాలని కోరారు. అయితే దాన్ని తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఎన్యూమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. దీన్నే అదునుగా చేసుకున్న బీఆర్ఎస్ నేతలు.. దాన్ని వీడియోలు తీసి సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.నిజానికి 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే తరహాలోనే ఇప్పుడు సర్వే జరుగుతుంది. దాదాపుగా అప్పుడు అడిగిన ప్రశ్నలే.. ఇప్పుడూ అడుగుతున్నారు. ప్రస్తుతం చేస్తున్న సర్వే ద్వారా కులగణన, హామీల అమలుకేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇలాంటి సర్వేనే చేసి.. కుటుంబాల వివరాలన్నీ సేకరించారు. కానీ ఆ సర్వే ఏమైందో? ఆ వివరాలతో ఏం చేశారో.. రికార్డులు ఎక్కడ పొందుపరిచారో మాత్రం ఎవరూ చెప్పడం లేదు. అయితే కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వాన్ని ట్రోల్ చేస్తున్న వారు.. తమ హయాంలో చేసిన సర్వే వివరాలతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# పచ్చటి పోలాల్లో ఫార్మ చిచ్చు

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటన పట్ల మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. గరీబి హటావో అని ఇందిరా గాంధీ పిలుపు నిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుండి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నడు రేవంత్ రెడ్డి. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఎఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం కెసీఆర్ హైద్రాబాద్ కు దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నడు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి.

# బాలికా విద్యకు అడ్డంకులు తొలగించాలి

**- మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా**



హైదరాబాద్: బాలికల విద్యాభ్యాసానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్సీపీసీఆర్) మాజీ చైర్ పర్సన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతా సిన్హా డిమాండ్ చేశారు. ఎం.వి.ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య (టాస్) ఆధ్వర్యంలో ' బాలికలకు స్వేచ్ఛ' అనే అంశంపై ఆదివారం హైదరాబాద్‌లోని సెస్ ఆడిటోరియంలో యువతుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతాసిన్హా, ఆర్.వెంకటరెడ్డి తదితరులు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రారంభమైన ఎం.వి.ఫౌండేషన్ ఐదు జిల్లాల్లో కిశోర బాలికలతో గ్రూపులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ గ్రూపులు బాలికలు విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఎదురవుతున్న అనేక అడ్డంకులను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా సమస్య పరిష్కారం కోసం తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య (టాస్)ను ఏర్పాటు చేసి ఏడాది గడిచిందని తెలిపారు. బాలికలు విద్యను మధ్యలో మానేయడం, చదువుతున్న బాలికల్లోనూ రెగ్యులర్‌గా రాకపోవడం, దానికి గల కారణాలను తెలుసుకునే క్రమంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, సరైన బస్సు సదుపాయం లేకపోవడంగా గుర్తించిందని తెలిపారు. హైదరాబాద్, వికారాబాద్, గద్వాల, సూర్యాపేటతో పాటు మరో జిల్లాలో కిశోర బాలికల గ్రూపులు పని చేస్తున్నాయని తెలిపారు. మొత్తం 10 వేల మంది బాలికలతో టాస్ ఏర్పాటైందని చెప్పారు. కళ్యాణలక్ష్మి పేరుతో వివాహాలకు ప్రోత్సాహాలిస్తున్న సర్కారు చదువులకెందుకు ఇవ్వడం లేదని టాస్ ప్రశ్నిస్తున్నదని తెలిపారు. గతంతో పోలిస్తే కుటుంబాల్లో మార్పు వస్తున్నదనీ, ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా ప్రయివేటు బడులకు పంపించే తల్లిదండ్రుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఇక సమాజంలో, ప్రభుత్వంలో మార్పు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాంకర్, నటి సుమ కనకాల, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు కె.జ్యోత్స్న శివారెడ్డి ఎదగడానికి తాము ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. టాస్ లక్ష్యసాధనకు కలిసి వస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నెదర్లాండ్స్ ఎస్సీఎఫ్ఆర్ లిండా వన్ డెర్ విజ్క్ తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఐదు జిల్లాల నుంచి 200 మంది కిశోర బాలికలు పాల్గొనగా, వారి ప్రతినిధులు పలువురు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకుంటున్న తీరును వివరించారు. హైదరాబాద్‌లోని మారేడ్ పల్లిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా కూర్చుని పోకిరీలు ఈవ్ టీజింగ్ చేస్తున్నారనీ, ఇలాంటి పరిస్థితిలో తల్లిదండ్రులు ఎలా చదువులకు పంపిస్తారని ప్రశ్నించారు. అదే విధంగా ఆయా జిల్లాల ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్.వెంకట్ రెడ్డి రచించిన నాణ్యమైన విద్యతోనే బాలలకు న్యాయం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ' మంచి పుస్తకం ' ప్రచురించింది.

# బీళ్లు తడవలే..వెతలు తీరలే..

**- మూసీకి మల్లన్న సాగర్ నీళ్లా..?**
**- రూ.7 వేల కోట్లతో గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టు**
**- కరువు పీడిత ప్రాంతాలను విస్మరించి పట్నానికి నీళ్లు**
**- మీరు అవినీతి చక్రవర్తన్న వాడికేనా..?**
**- సాగునీరు, నిర్వాసితులకు పరిహారం ఇచ్చాకే.. : సీపీఐ(ఎం)**




మెదక్: మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రూ.5560 కోట్లు కేటాయిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ గతంలోనే జీవో 345 జారీ చేశారు. హైదరాబాద్‌కు తరలించే అదనపు జలాలను మూసీ ప్రక్షాళనతోపాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పునరుజ్జీవం కోసం ఉపయోగిస్తారంటున్నారు. హైబ్రీడ్ యాన్యుటీ (బీఓటీ ఫస్ ఈపీసీ) మోడ్‌లో పనులు పూర్తి చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాప్కోస్ కంపెనీ ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధం చేసింది. అందులో భాగంగా పంప్ హౌస్‌లు, సబ్‌స్టేషన్లు, మల్లన్నసాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైప్‌లైన్ నిర్మిస్తున్నారు. ఘన్‌పూర్ వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రం నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు ఇతర పనులు చేపట్టేలా ప్రాజెక్టు రూపొందిస్తున్నారు. రెండేండ్లలో ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై జీడీడబ్ల్యూఎస్ పథకం ఫేజ్-1 కింద హైదరాబాద్ ప్రజల నీటి అవసరాల కోసం ఇప్పటికే శ్రీపాద ఎల్లంపల్లి నుంచి జలమండలి 10 టీఎంసీల నీటిని వాడుకుంటోంది. ఇకపై 2030 నాటి నీటి అవసరాల కోసం మల్లన్నసాగర్ నుంచి గోదావరి రిజర్వాయర్ ద్వారా 15 టీఎంసీల నీటిని వాడుకునేలా ప్రాజెక్టు నిర్మించనున్నారు. 10 టీఎంసీలు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించేలా 5 టీఎంసీలను మూసీ ప్రక్షాళనతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పునరుజ్జీవం కోసం ఉపయోగిస్తారు.

**మొదట కొండపోచమ్మ..**

రరతాజాగా మల్లన్నసాగర్ ఎందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2023 మే 18న అప్పటి మంత్రివర్గం కొండపోచమ్మసాగర్ జలాశయం నుంచి గంధమల్ల ద్వారా 10 టీఎంసీల నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు రూ.1100 కోట్ల అంచనాతో ప్రాజెక్టు కోసం తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తొలుత కొండపోచమ్మ సాగర్ నుంచే గోదావరి నీళ్లను తరలిస్తుందని సీఎం ప్రకటించారు. అయితే చిన్నపాటి వ్యయం కావడం, కొండపోచమ్మ సాగర్‌లో నీటి లభ్యత తక్కువ ఉండటం పేరిట ప్రాజెక్టును మార్చేశారు. మల్లన్నసాగర్ నుంచి నీటిని తరలించేందుకు వీలుగా భారీ ప్రాజెక్టును రూ.7 వేల కోట్ల అంచనాతో డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. భారీ ఖర్చుతో చేపట్టే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని మెఘా కంపెనీకే కట్టబెట్టినట్టు సమాచారం. లక్ష కోట్ల అవినీతి కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, అవినీతి చక్రవరి మెఘా అంటూ గతంలో విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం సీఎంగా అదే 'మెఘా కంపెనీకే పనులివ్వడం పలు విమర్శలకు దారితీస్తోంది

**బీళ్లు తడవే..**

మెట్ట ప్రాంతాలకు సాగు, తాగు నీరివ్వాలన్న లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయక, గందమల్ల, తపస్‌పల్లి జలాశయాలు నిర్మించారు. మల్లన్నసాగర్ జలాశయం 50 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం 21 టీఎంసీలు మాత్రమే నిల్వ చేశారు. ఒకేసారి కుదరనందున దశల వారీగా నీటి నిల్వను పెంచుతూపోవాలి. 50 టీఎంసీలు నింపాలంటే మరో 15 ఏండ్లు పట్టొచ్చు. జలాశయానికి ఐదు తూములు (స్లూయిజ్‌లు) ఉన్నాయి. వీటి ద్వారా కొండపోచమ్మ, గందమల్ల, తపాస్‌పల్లి రిజర్వాయర్లకు సింగూరు ప్రాజెక్టుకు, ఉమ్మడి మెదక్ జిల్లాలో మిషన్ భగీరథ కోసం నీటిని తరలిస్తారు. 20 టీఎంసీలతో సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతానికి సింగూరు ద్వారా మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌కు, సిద్దిపేట జిల్లాల్లోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట ప్రాంతాలకు సాగునీరివ్వాలి. మెదక్, భువనగిరి, చౌటుప్పల్, చిట్యాల, వలిగొండ, ఆలేరు, రామన్నపేట వంటి ప్రాంతాలకు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు కలిపి 11.29 లక్షల ఎకరాలకు గోదావరి జలాలివ్వాలనే లక్ష్యంతో మల్లన్నసాగర్ ఇతర జలాశయాలు కట్టారు. కానీ, ఇంత వరకు పావొంతు భూములకు కూడా నీళ్లివ్వలేదు. 14 గ్రామాలు, 17871 ఎకరాల భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికీ సాయం అందలేదు. కానీ, ప్రారంభ దశలోనే పట్నానికి నీళు తరలిస్తే ఇక్కడి ప్రజల పరిస్థితి ఏం కావాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# కార్ల కంటైనర్‌లో మంటలు ఎనిమిది కార్లు దగ్ధం

**- ఎగిసిపడిన మంటలు..ట్రాఫిక్ జామ్**



జహీరాబాద్: గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు కార్లను తీసుకెళ్తున్న ఓ కంటైనర్.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్‌రోడ్డు రంజోల్‌కు రాగానే భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఎనిమిది కార్లు దగ్ధమయ్యాయి. ఫైర్ అధికారి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్ఎల్ 01ఏహెచ్6311 నెంబర్ గల కంటైనర్‌లో టాటా నెక్సన్ కంపెనీకి చెందిన 8 కార్లను గుజరాత్ నుంచి ముంబై మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రంజోల్ పరిధిలోని హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి బైపాస్‌పై ఒక్కసారిగా కంటైనర్‌లో మంటలు వ్యాపించాయి. దాంతో కంటైనర్‌లోని 8 కార్లు దగ్ధమైనట్టు ఫైర్ అధికారి తెలిపారు. స్థానికుల సమాచారంతో జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది తమ శకటాలతో ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. కాగా, డ్రైవర్ నేవారం మీనాను మంటల నుంచి రక్షించినప్పటికీ తీవ్ర గాయాలయ్యాయి. దాంతో అతడిని వెంటనే హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి వాహనాల లోపల షార్ట్ సర్క్యూట్ కారణం కావొచ్చని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ మేరకు జహీరాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# పదవుల భర్తీలో ఆలస్యంతో నైరాశ్యం

హైదరాబాద్: పదేళ్లు పోరాడం. పొద్దున లేస్తే రోడ్డు మీదే ఉన్నాం. ఇప్పుడు పార్టీ పవర్‌లోకి వచ్చింది న్యాయం జరుగుతుందని అనుకున్నాం. ఏడాది అవుతుంది. ఇప్పటివరకు ఓ గుర్తింపు లేదు. పదవి లేదు. అంటూ గునుక్కుంటున్నారట కాంగ్రెస్ నేతలు. ఇంకో నెల అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవులను కూడా మొత్తం భర్తీ చేయలేదు. ఇలా పదవుల భర్తీలో ఆలస్యం అవుతుండటంతో నేతల్లో నైరాశ్యం కనిపిస్తోందట. పార్టీ కోసం ఎంత మొత్తుకుని ఏం లాభం అంటూ నింటూర్పుతో ఉన్నారు కొందరు నేతలు.రోజులు గడుస్తున్నా పదవుల భర్తీకి సర్కారు పెద్దలు పచ్చజెండా ఊపకపోవడంతో లీడర్లు ఢీలా పడుతున్నారు. పూర్తిస్థాయి క్యాబినెట్ విస్తరణపై చాలాసార్లు కసరత్తు చేసినా..ముందడుగు పడటం లేదు. సీఎంతో సహా 11మంది మంత్రులతోనే ఇప్పుడు ప్రభుత్వం నడుస్తోంది. మిగతా ఆరు బెర్తుల కోసం తక్కువలో తక్కువ 20మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అందుకోసం సీఎం రేవంత్‌తో పాటు ఢిల్లీ స్థాయిలో కూడా పైరవీలు చేస్తున్నారట. అయితే అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడంతో మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. నేతల అమాత్య ఆశలు నెరవేరడం లేదు. క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు బెర్తులను భర్తీ చేయడానికి చాలా సమస్యలు ఉన్నాయంటున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా ప్రాతినిధ్యంతో పాటు సామాజిక సమీకరణాలను కూడా బేరీజు వేసుకుంటున్నారు. ఇవేవీ కొలిక్కి రాకపోవడంతో పార్టీ అధిష్టానం వాయిదా వేస్తూ వస్తోందిఇక కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీది అదే పరిస్థితి. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రకటించి ఆ తర్వాత మూడు నెలలకు గానీ జీవోలు ఇవ్వలేదు. ఇప్పటికీ ఇంకా 40 శాతం ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పుడు భర్తీ చేస్తారా అని నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో..కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అయినా ఇస్తారా లేకపోతే తమ సంగతి ఇంతేనా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట నేతలు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కోసం చాలామంది నేతలు గాంధీభవన్‌తో పాటు సీఎం, మంత్రుల చుట్టూ తిరుగుతున్నారుఎవరి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో నేతలంతా నీరసించి పోతున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్లకు క్యాబినెట్ విస్తరణకు ముడిపడి ఉండటంతో.. వ్యవహారం కొలిక్కి రావడం లేదు. ఇక వ్యవసాయ మార్కెట్ కమిటీలది అదే పరిస్థితి. ఇప్పటివరకు సగం మార్కెట్లకే కమిటీలు వేశారు. మిగతావి అన్ని పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలా ఇంకా చాలా పోస్టల భర్తీని పెండింగ్‌లోనే ఉంచారు ప్రభుత్వ పెద్దలు. పదవులు భర్తీ చేయకపోవడంతో పార్టీ కోసం పనిచేసిన నేతలు..సీట్లు త్యాగం చేసినవారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన తమకు మొండి చెయ్యి చూపిస్తున్నారని పార్టీ నేతలతో పాటు, ద్వితీయ శ్రేణి లీడర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలు అవుతున్నా పదవుల భర్తీకి ఆలస్యం ఎందుకు అవుతుందో కనీసం సీనియర్లు అయినా క్లారిటీ ఇవ్వాలంటున్నారు. ఇలా అయితే పార్టీ కోసం పనిచేయడం ఎలా అని ప్రశ్నిస్తున్నారట. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల కోసం పనిచేయాలంటే పదవులు ఇవ్వాలంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా పదవి లేకుండా పని చేయమనడం ఎంతవరకు సాధ్యం అవుతుందని పీసీసీ పెద్దలను నిలదీస్తున్నారట పార్టీ నేతలు.పదవుల కోసం నేతల పైరవీలు ఎలా ఉన్నా..ఇప్పుడున్న పరిస్థితుల్లో క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇంకా ఆలస్యం అయ్యే పరిస్థితులే కనిపిస్తున్నాయి. సంక్రాంతి తర్వాత క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. అట్లైనా ఇంకో రెండు మూడు నెలలు అయితే వెయిట్ చేయక తప్పదు. దీంతో ఆశావహులను, ద్వితీయ శ్రేణి నేతలను సముదాయించడం ఎలా అని ఆలోచిస్తున్నారట పార్టీ పెద్దలు. హైకమాండ్ డెసిషన్ అంటూ దాటవేస్తున్నారట.

# తమ్ముడు మోసం చేశాడని.. పిల్లలతో సహా చెరువులో దూకి అన్న ఆత్మహత్య

**- సిద్దిపేటలో దారుణ సంఘటన**
**- తమ్ముడిని కష్టపడి చదివించి ప్రయోగకుడిని చేస్తే..**
**- తీసుకున్న అప్పు చెల్లించకుండా చెప్పుతో కొట్టి తరిమేశాడు**
**- అవమానం భరించలేక మనస్తాపంతో ఆత్మహత్య**



సిద్దిపేట అర్బన్: సిద్దిపేటలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. తన తండ్రి మరణం తర్వాత అన్నీ తానై రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి తమ్ముడిని చదివించాడు. తీరా తమ్మునికి ప్రభుత్వ ఉద్యోగం రాగానే తనను దూరం పెట్టడంతో పాటు, అతనికి తాను అప్పుగా ఇచ్చిన డబ్బులను ఇవ్వకపోగా, వాటిని అడిగేందుకు వెళ్లిన తనపై చెప్పుతో కొట్టి, తనతో పాటు తన కొడుకును గెంటివేశాడు. ఈ అవమానాన్ని తట్టుకోలేక.. మనస్తాపంతో తన ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలచెరువులో ఆదివారం జరిగింది. సిద్దిపేట ఏసీపీ మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాలు ప్రకారం.. సిద్దిపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ వాసవీ కాలనీకి చెందిన తేలు సత్యం (48) సిద్దిపేట పట్టణంలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా, సత్యంకు కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యలు రావడంతో పాటు, హార్ట్ సర్జరీ జరిగి రూ.9 లక్షల వరకు అప్పు అయింది. దాంతో తన తమ్ముడు అయిన శ్రీనివాస్‌ను తనకు ఇవ్వాల్సిన రూ.5.50 లక్షలు ఇవ్వాలని అడగ దానికి కొడుకుతో కలిసి అతని ఇంటికి వెళ్లాడు. డబ్బులు అడిగిన సత్యంను శ్రీనివాస్.. బూతు మాటలు తిట్టి చెప్పుతో కొట్టి, సత్యంని, అతని కొడుకును ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన సత్యం శనివారం రాత్రి.. తన భార్య శిరీషకు చెప్పకుండా పిల్లలు అద్వేష్ నందా (08), త్రివన్న హాసిని(06)ని తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లి చింతల చెరువుకు చేరుకొని అక్కడ సెల్ఫీ వీడియో తీసుకొని తన చావుకు కారణం తన తమ్ముడు శ్రీనివాస్ అని సూసైడ్ నోట్ సైతం రాసి పిల్లల్ని చెరువులోకి తోసి తానూ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ విద్యార్థిల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**- బీసీ విద్యార్థుల సమావేశం డిమాండ్**
**- ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు విద్యార్థులు**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**

హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థుల గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర బీసీ విద్యార్థుల సమావేశం డిమాండ్ చేసింది. పెద్ద యెత్తున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పెద్ద యెత్తున జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు.విద్యార్థుల ఫీజులు, స్కాలర్ షిప్ లు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్ల బిల్లు పాస్ చేస్తున్నారు - కానీ చదువుకునే విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజులు చెల్లించారని ప్రశ్నించారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టే సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాధన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య సూచించారు.ఈ సమావేశంలో గుజ్జ సత్యం,రాజేందర్, నీలా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి... లొల్లి...

ముంబై: కొంత కాలంగా నిత్యవసర ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అసలే అత్తెసరు ఆదాయంతో ఈసురోమంటూ కుటుంబాన్ని ఈదే సామాన్యుడు ఈ పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోతున్నాడు. బియ్యం, పప్పు, ఉప్పుల ధరలు అందనంత ఎత్తులో ఉన్నాయి. దీనికి తోడు నిన్నమొన్నటి వరకు కురిసిన వర్షాలకు పంటలు కూడా వరునుడు ఎత్తుకుపోయాడు. దీంతో నిత్యవసర సరుకుల ధరలు మరింత పైపైకి ఎగబాకుతున్నాయి. ఓ పక్క పెరిగిన ధరలతో అల్లాడిపోతుంటే.. మరోవైపు టమాట, ఉల్లి ధరలు కూడా ఠారెత్తిస్తున్నాయి. వారం క్రితం కాస్త పర్లేదు అనేంతగా రూ. వందకు 4 కేజీల వరకు విక్రయించిన వ్యాపారులు హఠాత్తుగా ధరలు పెంచేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు సార్లు ధరలు పైకెగబాకాయి.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇదే తంతు కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40 నుంచి 60 వరకు పలికిన కిలో ఉల్లిపాయల ధర ఇప్పుడు రూ.70 నుంచి 80కి చేరింది. సోమవారం కొన్ని ప్రాంతాల్లో రూ.80 కంటే అధిక ధర పలికడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ బడ్జెట్లు తల్లకిందులై వినియోగదారులు అల్లాడిపోతున్నారు. ఇక వ్యాపారులు మాత్రం ద్రవ్యోల్బణంతోపాటు ఉల్లి కొనుగోలు ధరలు పెరగడమే ఇందుకు కారణమని చెప్తున్నారు.మండీల్లో కిలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.70కి పెరిగిందని, అమ్మకాలపై ప్రభావం చూపుతుండటం వల్లనే విక్రయాలు తగ్గాయని అంటున్నారు. అయినప్పటికీ ఉల్లిపాయలను జనం కొంటూనే ఉన్నారని ఢిల్లీ మార్కెట్‌లోని ఓ వ్యాపారి తెలిపారు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలపై వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి, టమాట ధరలు కూడా రెట్టింపు కావడంతో కొనుగోలుదారులు వాపోతున్నారు. పెరిగిపోతున్న ధరలకు ప్రభుత్వం కళ్లెం వేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**